Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 252 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,మంగళవారం 07-10-2025 పేజీలు : 12 వెల : 2/-

## కాంగ్రెస్ నేతలు ఓటర్ కార్డులు పంచుతున్నారు: ఈసీకి ఎంపీ రఘునందన్ ఫిర్యాదు



హైదరాబాద్ : కాంగ్రెస్ నాయకులు ఓటర్ ఐడీ కార్డులను పంపిణీ చేస్తున్నారంటూ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఏకంగా ఓ దుకాణం పెట్టి మరీ ఓటర్ కార్డులు పంచుతున్నారని, ఈ విషయంపై తాను ఎన్నికల కమిషన్‌కు (ఈసీ) ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ వ్యవహారంపై పలు కీలక ప్రశ్నలు సంధించారు.వాస్తవానికి ఎన్నికల కమిషన్ అధికారుల ద్వారా ప్రజలకు చేరాల్సిన ఓటర్ కార్డులు, కాంగ్రెస్ నాయకుల చేతుల్లోకి ఎలా వెళ్లాయని రఘునందన్ రావు సూటిగా ప్రశ్నించారు. ఇంత బహిరంగంగా నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ కార్డుల పంపిణీ జరుగుతున్నా ఎన్నికల కమిషన్, జీహెచ్ఎంసీ కమిషనర్లు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన నిలదీశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు పంచుతున్న కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్, ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ఎలా అర్హుడవుతారని రఘునందన్ మండిపడ్డారు. "నవీన్ యాదవ్‌కు ఆ ఓటర్ ఐడీ కార్డులు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇచ్చారా? లేక ఎన్నికల కమిషన్ అందించిందా?" అని ఆయన ప్రశ్నించారు.

## బెంగళూరులో తేల్చుకుని రండి: రేవంత్ రెడ్డికి కవిత డిమాండ్




- అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కర్ణాటక ప్రభుత్వంతో తేల్చుకుని రావాలని సూచన
- దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే అల్మట్టిపై గొంతు విప్పడం లేదేమని ప్రశ్న
- ఖర్గేను ఒప్పించి.. మెప్పించి రావాలన్న కవిత
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ కల్వకుంట్ల కవిత కీలక సూచన




జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థి ఎవరు?. బీఆర్ఎస్ క్లారిటీగా ఉంది. సానుభూతి అస్త్రంతో మనల్ని ఎవడ్రా బీట్ చేసేది అన్న ధీమాతో ఉంటే.. కాంగ్రెస్, బీజేపీకి మాత్రం.. అభ్యర్థి వేటలో నిమగ్నం అయ్యాయి. క్యాండేట్ సెలక్షన్‌కు తర్జనభర్జన పడుతున్నాయి. మరి ఈ రెండు పార్టీల్లో పోటీకి సుముఖంగా ఉంది ఎవరు?. 2 జాతీయ పార్టీలు ఎవరి పేర్లను పరిశీలిస్తున్నాయి.జూబ్లీహిల్స్ బైపోల్.. షెడ్యూల్‌కు ముందే కాక రేపుతోంది. ప్రధాన పార్టీల్లో టెన్షన్ పుట్టిస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఇప్పటికే క్యాంపెయిన్ ప్రారంభించింది. మాగంటి సతీమణి సునీతకు టికెట్ కేటాయించి.. జోరుగా ప్రచారం నిర్వహిస్తుంది. సానుభూతి అస్త్రాన్ని జోడించి.. జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి కుటుంబానికి అండగా ఉండాల్సిన సమయం వచ్చిందంటున్నారు బీఆర్ఎస్ నేతలు..జూబ్లీహిల్స్‌లో ఎలాగైనా గెలవాలని పట్టుదలతో ఉన్నాయి అధికార కాంగ్రెస్, విపక్ష బీజేపీ.. రెండు పార్టీలు ఈ ఎన్నికను ప్రస్టేజ్‌గా తీసుకుని.. కమిటీలు, సబ్ కమిటీలు, సర్వేలు, సమీక్షలతో బిజీగా మారాయి. అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టాయి. కాంగ్రెస్ త్రిమెన్ కమిటీ నుంచి ఇప్పటికే లిస్ట్ ఖరారైనట్లు తెలుస్తుంది. లిస్ట్‌లో ముగ్గురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, %జచీ% రెడ్డి పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తున్నటు తెలుస్తుంది. బీఆర్ఎస్ సానుభూతిని బ్రేక్ చేస్తూ పార్టీని గెలుపు తీరాలవైపు తీసుకెళ్లే వారికోసం తీవ్రంగా కసరత్తు చేస్తుంది కాంగ్రెస్. సో ఎలిమినేషన్ తర్వాత ఎవరు ఫైనల్ అవుతారన్నది హస్తం పార్టీలో గుబులు రేపుతుంది.బీఆర్ఎస్ సానుభూతితో వచ్చినా, బీజేపీ మరో వ్యూహంతో వచ్చినా.. కంటోన్మెంట్ ఫలితాలే జూబ్లీహిల్స్‌లోనూ రిపీట్ అవుతాయంటున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.మరోవైపు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లు, కోఆర్డినేటర్లతో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఎవరికి టికెట్ ఇస్తే పార్టీకి మేలు జరుగుతుందన్న అంశంపై ఆరా తీశారు. సోమవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు సమాచారం..ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ సైతం.. బై పోల్ పోరుకు సై అంటుంది. బీజేపీకి బ్రాండ్‌గా భావించే అర్బన్ ఏరియా కావడం, యువత ఎక్కువగా ఉండటంతో.. ఉప ఎన్నికలో గెలుస్తామన్న ధీమాతో ఉన్నారు. బీజేపీలోనూ అభ్యర్థి ఎంపిక కోసం త్రిమెన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఇవాళ బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. బీజేపీ నుంచి రేసులో దీపక్ రెడ్డి, కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ పేర్లున్నాయి. వీరిలో ఎవరిని ఫైనల్ చేస్తారన్నది తేలాల్సి ఉంది.గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ మాత్రమే గెలిచింది. సో.. సిటీ బీఆర్ఎస్ దే అన్న ధీమాతో గులాబీ పార్టీ ఉంది. సునీతపై ఉన్న సానుభూతిని గెలిచే దమ్మున్న నేత కోసమే.. కాంగ్రెస్, బీజేపీ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తుంది.జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులతో సమాలోచనలు ప్రారంభించింది. ఇప్పటికే బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ప్రకటించింది. త్వరలో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ కూడా తమ అభ్యర్థిని ప్రకటించాలని ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగానే ఇవాళ రేవంత్ రెడ్డితో జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసంలో

మిగతా 2లో



## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ కమిషన్ బృందం భేటీ సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వక సమావేశం సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషన్‌కు కొత్త లోగో వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ నూతన లోగోను ఆవిష్కరించారు. 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ బృందం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని బృందం హాజరైంది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సీఎంను కలిసిన వారిలో కొత్తగా నియమితులైన కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహిసినా పర్వీన్, దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి ఉన్నారు. కాగా, రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్‌లో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు కొత్త కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ల బృందం ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.




## ఐఎన్ఎస్ ఆండ్రోత్ వచ్చేసింది... శత్రు జలాంతర్గాములకు చుక్కలు చూపిస్తుంది!

- విశాఖలో జలప్రవేశం చేసిన ఐఎన్ఎస్ ఆండ్రోత్ యుద్ధనౌక
- నౌకాదళంలో చేరిన రెండో యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ నౌక
- శత్రు జలాంతర్గాములను వేటాడటంలో ప్రత్యేక సామర్థ్యం
- 80 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.. మజ్లిస్ విషయంలో మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు







## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

మిగతా 2లో

## అమెరికాకు పాక్ అరుదైన ఖనిజాలు.. మొదలైన ఎగుమతులు, రాజుకున్న వివాదం

- అరుదైన ఖనిజాల ఎగుమతి కోసం పాకిస్థాన్, అమెరికా మధ్య కీలక ఒప్పందం
- ఒప్పందంలో భాగంగా పాక్ నుంచి అమెరికాకు చేరిన తొలి నమూనాల కన్సైన్‌మెంట్



# జూబ్లీహిల్స్ ఎందుకీ తర్జనభర్జన

సమావేశమైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు గడ్డం వివేక్ వెంకట స్వామి, పొన్నం ప్రభాకర్‌లు దాదాపు రెండు గంటల పాటు సమావేశం అయ్యారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతో పాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు.రేసులో ఆశావహులెందరో : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అమలు, రిజర్వేషన్లకు సంబంధించి వెలువడిన గెజిట్ నోటిఫికేషన్లు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నవీన్ యాదవ్‌తో పాటు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ అడుగుతున్న వారిలో ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కంచర్ల విజయలక్ష్మి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఆ ముగ్గురికే బాధ్యతలు : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గంలో తాజా రాజకీయ పరిస్థితులు, అభ్యర్థి ఎంపికలపై చర్చించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా నియోజక వర్గంలో పర్యటిస్తూ అభివృద్ధి పనులు చేపడుతూ పార్టీని బలోపేతం చేసే దిశలో ముందుకు వెళ్లుతున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి, తుమ్మల నాగేశ్వరరావులకే అభ్యర్థి ఎంపిక బాధ్యత అప్పగించారు. ఆశావహుల జాబితా సిద్ధం చేయడంతో పాటు వారికి పార్టీతో ఉన్న అనుబంధం, ప్రజల్లో వారికి ఉన్న పరపతి తదితర అంశాలను కూడా పొందుపరచాలని సూచించినట్లు తెలుస్తోంది.ఇటు జూబ్లీహిల్స్ – అటు స్థానికం : ఇక స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. నిన్న రాత్రి జరిగిన జూమ్ సమావేశంలో ఈ నెల 5వ తేదీ లోపు ఒక్కో జడ్పీటీసీ స్థానానికి ముగ్గురు అభ్యర్థుల లెక్కన జాబితాను సిద్ధం చేసి పీసీసీకి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాల ఇంఛార్జి మంత్రులకు సూచించారు. ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండడంతో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. మరోవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోపై హైకోర్టులో ఈ నెల 8వ తేదీన హైకోర్టులో విచారణ కొనసాగనుంది. ప్రభుత్వానికి అనుకూలంగానే న్యాయస్థానం నిర్ణయం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. న్యాయస్థానం ఇచ్చే తీర్పుకు అనుగుణంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్లతామని స్పష్టం చేస్తున్నారు. ఈ నెల 8వ తేదీ తరువాతనే జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

**జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల**

**13న ఉపఎన్నిక నోటిఫికేషన్,**

**21 వరకు నామినేషన్ గడువు**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో**

**3,92,669 ఓటర్లు**

తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది.ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝూరండ్, మిజోరాం,పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

# సీజేఐ పైకి బూటు విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాదిని సస్పెండ్ చేసిన బార్ కౌన్సిల్

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీ.ఆర్. గవాయ్‌పై ఓ న్యాయవాది బూటుతో దాడికి ప్రయత్నించడం సంచలనం సృష్టించింది. ఈ అనూహ్య ఘటనపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీవ్రంగా స్పందించింది. ఆ న్యాయవాదిని తక్షణమే సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుమారు 11:35 గంటల సమయంలో సుప్రీంకోర్టులోని కోర్టు నంబర్ 1లో విచారణ జరుగుతోంది. ఆ సమయంలో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో నమోదైన న్యాయవాది రాకేశ్ కిశోర్, తాను ధరించిన స్పోర్ట్స్ షూ తీసి సీజేఐ బీ.ఆర్. గవాయ్ వైపు విసిరేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనపై బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాకేశ్ కిశోర్ ప్రవర్తన న్యాయవాదుల వృత్తిపరమైన ప్రవర్తనా నియమావళికి, కోర్టు గౌరవానికి పూర్తిగా విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, న్యాయవాది రాకేశ్ కిశోర్‌ను తక్షణమే ప్రాక్టీస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, సస్పెన్షన్ కాలంలో రాకేశ్ కిశోర్ దేశంలోని ఏ కోర్టులో, ట్రైబ్యునల్‌లో లేదా ఇతర అధికారిక వేదికలపైనా వాదించడం, ప్రాక్టీస్ చేయడంపై నిషేధం విధించారు.ఈ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని



ఢిల్లీ బార్ కౌన్సిల్‌ను బీసీఐ ఆదేశించింది. రాకేశ్ కిశోర్‌కు న్యాయవాది హోదాలో జారీ చేసిన గుర్తింపు కార్డులు, ప్రాక్సిమిటీ పాస్‌లు వంటివన్నీ చెల్లవని స్పష్టం చేసింది. ఈ సస్పెన్షన్ ఉత్తర్వుల కాపీలను సుప్రీంకోర్టు, అన్ని హైకోర్టులు, జిల్లా కోర్టుల రిజిస్ట్రీలతో పాటు అన్ని బార్ అసోసియేషన్లకు పంపాలని ఆదేశాలు జారీ చేసింది.అంతేకాకుండా, ఈ ఉత్తర్వులు అందిన 48 గంటల్లోగా తాను ఏ కేసులోనూ వాదించడం లేదని ధృవీకరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని రాకేశ్ కిశోర్‌ను బార్ కౌన్సిల్ ఆదేశించింది. సస్పెన్షన్‌ను ఎందుకు కొనసాగించకూడదో, తదుపరి క్రమశిక్షణా చర్యలు ఎందుకు తీసుకోకూడదో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేయనున్నట్లు బీసీఐ తెలిపింది. ఇది కేవలం మధ్యంతర ఉత్తర్వు మాత్రమేనని, న్యాయవాదుల చట్టం, 1961 ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది.

# ఐఎన్ఎస్ ఆండ్రోత్ వచ్చేసింది... శత్రు జలాంతర్గాములకు చుక్కలు చూపిస్తుంది!

భారత నౌకాదళం అమ్ములపొదిలోకి మరో శక్తివంతమైన అస్త్రం వచ్చి చేరింది. శత్రు జలాంతర్గాములను గుర్తించి, వాటిని ధ్వంసం చేయగల సామర్థ్యమున్న 'ఐఎన్ఎస్ ఆండ్రోత్' యుద్ధనౌక సోమవారం విశాఖపట్నంలో లాంఛనంగా జలప్రవేశం చేసింది. యాంటీ–సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ (%ూూాఔ–ాఔజ%) విభాగంలో ఇది రెండో నౌక కావడం విశేషం. ఈ నౌక చేరికతో భారత సముద్ర తీర ప్రాంతాల్లో, ముఖ్యంగా లోతు తక్కువగా ఉండే జలాల్లో భద్రత మరింత పటిష్ఠం కానుంది.విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తూర్పు నౌకాదళ అధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశీయంగా నిర్మించిన ఇలాంటి యుద్ధనౌకలు భారత సముద్ర రక్షణ సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దేశ ప్రయోజనాలను కాపాడటంలో, ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో 'ఐఎన్ఎస్ ఆండ్రోత్' ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ (%+ూజు%) నిర్మించిన ఈ యుద్ధనౌక, 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిలువుటద్దంలా నిలుస్తోంది. దీని నిర్మాణంలో 80 శాతానికి పైగా స్వదేశీ పరికరాలు, సాంకేతికతను ఉపయోగించారు. 77 మీటర్ల పొడవున్న ఈ నౌక, అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలతో శత్రు జలాంతర్గాములను కచ్చితత్వంతో గుర్తించి, ఛేదించగలదు.

'ఐఎన్ఎస్ ఆండ్రోత్' కేవలం జలాంతర్గాముల వేటకే పరిమితం కాదు. సముద్ర గస్తీ, తీరప్రాంత రక్షణ, అన్వేషణ, సహాయక చర్యలు వంటి బహుళ విధులను సమర్థవంతంగా నిర్వహించగలదు. మూడు వాటర్‌జెట్ ప్రొపల్షన్ సిస్టమ్స్ ఉండటంతో ఇది అత్యంత వేగంగా, చురుగ్గా కదలగలదు. లక్షద్వీప్‌లోని వ్యూహాత్మకంగా కీలకమైన 'ఆండ్రోత్' ద్వీపం పేరును ఈ నౌకకు పెట్టారు. ఈ యుద్ధనౌక రాకతో భారత నౌకాదళం బలం మరింత పెరిగిందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అమెరికాకు పాక్ అరుదైన ఖనిజాలు.. మొదలైన ఎగుమతులు, రాజుకున్న వివాదం

పాకిస్థాన్, అమెరికా మధ్య ఆర్థిక, వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. అరుదైన భూ ఖనిజాల ఎగుమతికి సంబంధించి ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం అమలు దిశగా ముందుకు సాగుతుండగా, ఈ వ్యవహారం పాకిస్థాన్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఇది దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించే 'రహస్య ఒప్పందం' అని ప్రతిపక్ష పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్–ఇ–ఇన్సాఫ్ (పీటీఐ) తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పిస్తోంది.

వివరాల్లోకి వెళితే, అమెరికాకు చెందిన 'యూఎస్ స్ట్రాటజిక్ మెటల్స్' (యూఎస్ఎస్ఎం) అనే సంస్థ గత సెప్టెంబర్‌లో పాకిస్థాన్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా, పాకిస్థాన్‌లోని ఫ్రాంటియర్ వర్క్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌డబ్ల్యూఓ) సమన్వయంతో సేకరించిన యాంటిమోనీ, రాగి, నియోడైమియం వంటి అరుదైన ఖనిజాల నమూనాలతో కూడిన తొలి కన్సైన్‌మెంట్‌ను అమెరికాకు పంపారు. పాకిస్థాన్‌లో ఖనిజాల వెలికితీత, శుద్ధి కేంద్రాల ఏర్పాటు కోసం సుమారు 500 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు యూఎస్ఎస్ఎం ప్రణాళికలు రచిస్తోంది.ఈ ఒప్పందం ద్వారా పాకిస్థాన్ ప్రపంచ ఖనిజ సరఫరా వ్యవస్థలో కీలక పాత్ర పోషించనుందని, తద్వారా బిలియన్ల డాలర్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు, సాంకేతిక బదిలీ జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పాకిస్థాన్‌లో సుమారు 6 ట్రిలియన్ డాలర్ల విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని అంచనా. మరోవైపు, ఈ ఒప్పందం ద్వారా కీలకమైన ముడిసరుకుల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చని అమెరికా భావిస్తోంది.అయితే, ఈ ఒప్పందంపై పీటీఐ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పీటీఐ సమాచార కార్యదర్శి షేక్ వకాస్ అక్రమ్ మాట్లాడుతూ, వాషింగ్టన్‌తో ప్రభుత్వం కుదుర్చుకుంటున్న రహస్య ఒప్పందాల పూర్తి వివరాలను తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

"ఇలాంటి ఏకపక్ష, రహస్య ఒప్పందాలు దేశంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను మరింత దిగజార్చుతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మొఘల్ చక్రవర్తి జహంగీర్ సూరత్ పోర్టులో బ్రిటీష్ వారికి వ్యాపార హక్కులు కల్పించడం వలనే దేశం వలస పాలనలోకి వెళ్లిందని, ప్రభుత్వం ఆ చారిత్రక తప్పిదం నుంచి పాఠాలు నేర్చుకోవాలని ఆయన హెచ్చరించారు.ఇదిలా ఉండగా, పస్నీ పోర్టును అమెరికాకు అప్పగించే ప్రతిపాదన ఉందంటూ వచ్చిన వార్తలను పాక్ సైనిక వర్గాలు ఖండించాయి. అది కేవలం ఒక వాణిజ్యపరమైన ఆలోచన మాత్రమేనని, అధికారిక విధానం కాదని స్పష్టం చేశాయి. దేశంలోని ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే పాలక పక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయని అక్రమ్ ఆరోపించారు.

# సీజేఐపై బూటుతో దాడికి యత్నం... ప్రధాని మోదీ స్పందన

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి నినాదాలు చేసినట్లు సమాచారం.ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు.

## నవంబర్ 11న
## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది.ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝూరండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

అనివార్యమైంది.ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝూరండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.. మజ్లిస్ విషయంలో మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ తమతోనే ఉంటుందని, తమ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మజ్లిస్ తమకు ఫ్రెండ్లీ పార్టీ అని వ్యాఖ్యానించారు.

కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టికెట్‌ను బీసీలకు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై కూడా ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితిని బట్టి మిత్రపక్షాల అభ్యర్థులకు కూడా టిక్కెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. సీపీఎం, సీపీఐ, తెలంగాణ జనసమితి అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చే అవకాశం ఉందని వెల్లడించారు.డిసెంబర్ చివరి నాటికి పార్టీ పదవులన్నింటిని భర్తీ చేస్తామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు తీర్పును తాము ముందుగా ఊహించిందేనని ఆయన అన్నారు. త్వరలో కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు.. స్పందించిన పొన్నం ప్రభాకర్

**బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్న మంత్రి**

**అసెంబ్లీలో చట్టబద్ధంగా ఆమోదించుకుని**

**ముందుకు వెళుతున్నామని వ్యాఖ్య**

**బీజేపీ అన్ని రిజర్వేషన్లకు వ్యతిరేకమని విమర్శ**



తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చట్టబద్ధంగా ఆమోదించుకుని ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు.బీజేపీ అన్ని రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై చట్ట సవరణ బిల్లు, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటున్నది బీజేపీ నేతలేనని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి, ఇప్పుడు ఆ పార్టీ నేతలు మాట మారుస్తున్నారని విమర్శించారు.

తెలంగాణ బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లులను ఆమోదింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఒక ఫ్యూడలిస్టు పార్టీ అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఆయన విమర్శించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు గతంలో హెచ్‌సీయూలో ఎస్సీలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ ఇప్పుడు న్యాయ ప్రక్రియలోనూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఫామ్‌హౌస్‌లో మైనర్ల 'ట్రాప్ హౌస్ పార్టీ' – సడెన్ ఎంట్రీతో షాక్ ఇచ్చిన పోలీసులు

మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ వ్యవహారం కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ట్రాప్ హౌస్ పార్టీలో ఆర్గనైజర్లు, డీజే ప్లేయర్లు సహా మొత్తం 65 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాలో వచ్చిన సమాచారంతో 59 మంది యువతి, యువకులు పార్టీకి వచ్చారు. 22 మంది మైనర్లు కూడా ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు ఈ పార్టీ నిర్వహించినట్లుగా పోలీసులు గుర్తించారు. అతడు ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్‌హౌస్ పేరిట ఓ పేజీను క్రియేట్ చేశాడు. అక్టోబర్ 4వ తేదీన చెర్రీవోక్స్ ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించాడు.

అసలేం జరిగిందంటే? : వారంతా మైనర్లు. ఇన్‌స్టాలో పరిచయమైన వీరంతా ఓ బృందంగా మారి మత్తు పార్టీ చేసుకున్నారు. ఈ వేడుకలో డ్రగ్స్ ఉన్నాయనే సమాచారం రాజేంద్రనగర్‌లోని ఎస్‌వోటీ పోలీసులకు అందింది. దీంతో అక్కడకు చేరుకుని తనిఖీ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నగరానికి చెందిన ఒక డీజే ఇన్‌స్టా యాప్‌లో 'ట్రాప్ హౌస్.9 ఎంఎం' పేరుతో అకౌంట్ నిర్వహిస్తున్నాడు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ట్రాప్ హౌస్ పార్టీని నిర్వహిస్తున్నట్లుగా అతడు ప్రకటనలు గుప్పించాడు. అయితే ఇది మామూలు పార్టీ కాదని, ఇక్కడకు వస్తే అంతులేని ఆనందాన్ని ఆస్వాదించవచ్చని అందరినీ ఊరించాడు.ముందుగానే పాస్‌లు తీసుకోవాలని చెప్పి : శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరిగే పార్టీలో పాల్గొనేందుకు ముందుగా పాస్‌లు తీసుకోవాలని నిర్వాహకుడు షరతు విధించాడు. ఇందుకోసం ఒక్కరికైతే రూ.1,600, జంటగా వస్తే రూ.2,800 అని ధర నిర్ణయించాడు. ఇన్‌స్టాలో ఇది చూసిన మైనర్లు పార్టీలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన 59 మంది వికారాబాద్ జిల్లా మొయినాబాద్‌లోని చెర్రీవోక్స్ ఫామ్‌హౌస్‌నకు చేరారు.సడెన్ ఎంట్రీతో షాక్ ఇచ్చిన పోలీసులు : దీనిపై సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు, ఫామ్‌హౌస్‌లో 50 మంది మత్తులో జోగుతున్న సమయంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి103 ఫిర్యాదులు వచ్చాయని తెలియజేశారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## ఓట్ చోరీపై సంతకాల సేకరణ.వికారాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు. కోట్ పల్లి సంతోష రాజు...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి లకు, బాధ్యులకు, ముఖ్య నేతలకు, బ్లాక్, నగర, పట్టణ, మండల, గ్రామ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులకు నమస్కారం .ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోర్ విషయంలో దేశవ్యాప్తంగా గత నెల సెప్టెంబర్ 15 నుంచి సంతకాల సేకరణ ఉద్యమం కొనసాగుతున్నది.ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు సంతకలు చేయాలి.సంతకాల సేకరణకు సంబంధించిన ఫామ్ ను ఈ సమాచారం వెంట జత చేస్తున్నాము..ఈ సింగిల్ పేజీ ఫామ్ ను ప్రింట్ తీస్కొని ఒక బూతుకు కనీసం 100కు తక్కువ కాకుండా సంతకాల సేకరణ చేపట్టి వాటిని నియోజక వర్గాల వారీగా కట్టలు కట్టి ఈనెల 14 లోపు గాంధీ భవన్ కాంగ్రెస్ కార్యాలయంలో అందజేయగలరని విజ్ఞప్తి.ఈ కార్యక్రమానికి సంబంధించి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయగలరు.

## కొత్రే పల్లి లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ బక్క యాదగిరి..





సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.. వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 05 కొత్రేపల్లి లొ టౌన్ ఎస్ సి సెల్ అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ. సుధాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబందించిన ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలొ ఇందిరమ్మ కమిటీ సభ్యులు జ్యోతి, మహేందర్, గణేశ్, మధు, జంగయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు..

# మోమిన్ పేట్ ఏ ఈ విద్యుత్ కరెంట్ తీగలు తొలగించాలి

## పలుమార్లు సమాచారం ఇచ్చిన తొలగించడం లేదు.



సత్యమేవ జయతే మోమిన్ పెట్బీ మోమిన్ పెట్ మండల పరిధిలోని వెల్చల్ గ్రామంలో మంగలి నరసింహులు నర్సింలు భార్య విజయలక్ష్మి పేరుమీద మొదటి విడుదల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయింది. ఇండ్లు నిర్మించుకోవాలని ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు: ఇంటి పై భాగాన విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. మోమిన్ పెట్ ఏఈ గారికి పలుమార్లు చెప్పిన కూడా విద్యుత్ తీగలు తొలగించడం లేదు. ఇల్లు నిర్మాణం బేస్మెంట్ పనులు పూర్తి చేసుకుని పిల్లలు వేసే క్రమంలో విద్యుత్ తీగలు పిల్లర్లకు తాకే అవకాశం ఉంది. ఇల్లు నిర్మాణం మధ్యంతరంగా ఆపివేయడం జరిగింది. దయచేసి వికారాబాద్ జిల్లా డీఇ అధికారులు స్పందించి, విద్యుత్ తీగలు తొందరగా తొలగిస్తే ఇందిరమ్మ ఇల్లు పనులు మళ్లీ ప్రారంభించుకుంటామని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.

## వడ్డే ఓబన్న త్యాగాలు మరువలేనివి - దండుగుల స్వామి

కుత్బుల్లాపూర్,అక్టోబర్ 6, సత్యమేవ జయతే ప్రతినిధి :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ప్రగతి నగర్లో వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి, ప్రగతి నగర్ వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా దండుగుల స్వామి మాట్లాడుతూ..“దేశ స్వాతంత్ర్య సమరంలో రేనాటి ప్రాంతం గర్వించదగిన వీరుడు వడ్డే ఓబన్న అని, ఆయన పాత్రను చరిత్ర తగిన స్థాయిలో గుర్తించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తినివ్వాలని అన్నారు.“వడ్డే ఓబన్న రేనాటి ప్రాంతంలో జన్మించి, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సాయుధ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగా అద్భుతమైన ధైర్యం ప్రదర్శించారన్నారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో తవర్జీ వివాదాలు చెలరేగినప్పుడు, వడ్డెర్లు, బోయలు, చెంచులు వంటి సంచార జాతుల వీరులను సమన్వయం చేసి, కుంఫనీ సైన్యాన్ని ఎదుర్కొన్న మహా వీరుడు ఓబన్న,” అని తెలిపారు.“భయం అనే పదమే తెలియని వడ్డెర వీరుడు ఓబన్న తన నాయకుడు



నరసింహారెడ్డిని, ఆయన కుటుంబాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. కానీ చరిత్రలో ఆయన వీరత్వాన్ని తక్కువ చేసి చూపడం సరికాదన్నారు. కనీసం ఇప్పటికైనా వడ్డే ఓబన్నకు ప్రభుత్వ స్థాయిలో తగినంత గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లస్వామి, మధు, అశోక్, సత్యయ్య, రాముడు, రాజు, శివ, చంద్రయ్య, శ్రీనివాస్, రామక్రిష్ణ, శేఖర్, వడ్డెర సంఘ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధం

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్:వికారాబాద్ జిల్లాలో 2వ సాధారణ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. అక్టోబర్ 6న ఐ డి ఓ సి కార్యాలయంలో ఎన్నికల ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

జిల్లాలో మొత్తం 2 రెవెన్యూ డివిజన్లు, 20 మండలాలు, 594 గ్రామ పంచాయతీలు, 5058 వార్డులు ఉన్నాయని తెలిపారు.

మొత్తం 1,289 పోలింగ్ స్టేషన్లు, 614 పోలింగ్ లొకేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి.

జిల్లాలో 6,98,472 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో

- పురుషులు %- 3,43,668
- % మహిళలు %- 3,54,788
- % ఇతరులు %-% 16 అని వివరించారు.

ఎన్నికలు 2 దశల్లో జరగనున్నాయి.

మొత్తం ఎంపీటీసీఎస్ సంఖ్య %- 227,

%మొదటి దశలో 115, రెండవ దశలో 112 మండలాల వారీగా



పోలింగ్ జరగనుంది.

దశలవారీగా మండలాల వివరాలు:

ఫేజ్-1: కోడంగల్, దౌల్తాబాద్, బోమ్రాస్పేట్, దుద్యాల్, బంట్వారం, వికారాబాద్, ధారూర్, మార్పల్లి, మొమిన్పేట్, నవాబ్పేట్, కోటేపల్లి.

ఫేజ్-2: బషీరాబాద్, తాండూర్, యాలాల్, పెద్దేముల్, పూడూర్, పరిగి, డోమా, కులకచర్ల, చౌడాపూర్ మండలాలు.

ఎన్నికల నిర్వహణ కోసం

- నోడల్ ఆఫీసర్స్ %- 12
- % జడ్పీటీసీ ఆర్ ఓ ఎస్ %- 20
- % ఎంపీటీసీ ఆర్ ఓ ఎస్ %- 90
- % జడ్పీటీసీ ఏ ఆర్ ఓ ఎస్ %- 90
- % ఎంపీటీసీ ఏ ఆర్ ఓ ఎస్ %-% 90 నియమించబడ్డారని తెలిపారు.

మొత్తం 51 జోన్లు, 51 జోనల్ ఆఫీసర్లు, 45 %ఖీూ% టీములు ఏర్పాటు చేశామని తెలిపారు.

అదేవిధంగా 20 %ూజూం, 1547 ూూం, 7145 ూూం% నియమించబడ్డాయి.

పోలింగ్ సెంటర్ల భద్రతా విభజన:

హైపర్ సెన్సిటివ్ స్టేషన్లు %- 358

సెన్సిటివ్ స్టేషన్లు %- 289

నార్మల్ స్టేషన్లు %- 618

% ఇతర ఏర్పాట్లు:

డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు: 04

రిసెప్షన్ సెంటర్లు: 04

స్ట్రాంగ్ రూములు: 03

కౌంటింగ్ సెంటర్లు: 03

ఎస్ ఏ పి కాలేజ్ వికారాబాద్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బి) పరిగి, సెంట్ మార్క్స్ హై స్కూల్ తాండూర్ లలో కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొత్తం 1,490 బ్యాలెట్ బాక్సులు అవసరమని, అంతే సంఖ్యలో బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు.

## రైతులకు శుభవార్త.. దీపావళి కానుకగా పీఎం కిసాన్ 21వ విడత నిధులు విడుదల!

కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మరో శుభవార్త అందించడానికి సిద్ధమైంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (%ూవీ-ఖ×ూూచీ%) పథకంలో భాగంగా 21వ విడత నిధులను విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది.జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ఈ నిధులను దీపావళి పండుగ కానుకగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో వారంలోపే ప్రతి రైతుకు ₹2,000 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. ఈ నిర్ణయంతో కోట్లాది మంది రైతన్నలకు పండుగ సమయంలో ఆర్థిక ఊరట లభించనుంది.

ఈ నిధుల విడుదలకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. అయితే, లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసే ప్రక్రియ ఇప్పటికే తుది దశకు చేరుకుందని తెలుస్తోంది. కేంద్రం ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ ఏటా మూడు విడతల్లో మొత్తం ₹6,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయం



తెలిసిందే. ఈ 21వ విడత నగదు బదిలీ ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, పి ఎం -కిసాన్ లబ్ధిదారులు తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని అధికారులు ముఖ్య సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా, %వఖ్జ% ప్రక్రియను ఇంకా పూర్తి చేయని వారు వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా, ఆధార్ కార్డును బ్యాంక్ ఖాతాతో లింక్ చేయని రైతులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ రెండు ముఖ్యమైన పనులు పూర్తి కాకపోతే, నిధులు పొందడంలో జాప్యం జరిగే లేదా నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

పీఎం కిసాన్ పథకం రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వారి దైనందిన అవసరాలకు సహాయపడటానికి ఉద్దేశించిన కార్యక్రమం. 21వ విడత నిధులు దీపావళి పండుగ వేళ విడుదల కావడం అనేది రైతు కుటుంబాల్లో మరింత సంతోషాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. అన్నదాతలు తమ వ్యవసాయ పనులకు, ఇతర ఖర్చులకు ఈ డబ్బును వినియోగించుకోవచ్చు. రైతులు తమ వివరాలను సరిచూసుకొని, నగదు జమ అయ్యేందుకు అవసరమైన అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసుకోవడం ఉత్తమం.

సత్యమేవ జయతే



## అన్నామలై యూనివర్సిటీ నుంచి పీయూ అధ్యాపకురాలికి డాక్టరేట్.

**తల్లిదండ్రులకు కృషి ఫలితమే డాక్టరేట్.**

**తల్లిదండ్రుల కష్టాన్ని కల్లారా చూసిన స్వాతి.**

**పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న స్వాతి.**

**డాక్టర్ మేనక పర్యవేక్షణలో పరిశోధన.**

**స్వాతికి జిల్లాలో అభినందన వెల్లువ.**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా : అన్నామలై యూనివర్సిటీ నుంచి పియూ అధ్యాపకురాలు బి స్వాతి డాక్టరేట్ పొందింది .మానవాళి సంక్షేమం, ఆరోగ్యం, ప్రకృతి సంరక్షణను ఆకాంక్షిస్తూ 'ఇన్ సిలికో బయోయాక్టివిటి ప్రిడిక్షన్ డెవలప్మెంట్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ డ్రగ్స్ ఫార్ములేషన్ ఫర్ ఎన్హాన్స్ తెరపెటిక్ 'అవుట్కమ్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు పీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి.స్వాతికి తమిళనాడు అన్నామలై యూనివర్సిటీ పీహెచ్ఏ ప్రధానం చేసింది. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన బి.స్వాతి పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వర్తిస్తున్నారు. చెట్లు వాటి ఉపయోగాలు, రోగాలను నయం చేయడానికి చెట్లలోని ఏ కెమికల్ ఉపయోగపడుతుంది.. దానిని సమాజానికి ఏ విధంగా వాడుకలోకి తీసుకురావాలనే అంశాలపై తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీలో గైడ్ టీచర్ డా. ఎం. మేనక పర్యవేక్షణలో పరిశోధన చేశారు. పరిశోధన పూర్తి కావడంతో డాక్టరేట్ సాధించింది. బి.రవీందర్, మీనా దంపతులు కుమార్తె బి. స్వాతిని ఫొటో స్టూడియో నడుపుతూ చదివించారు. పాఠశాల విద్యాభ్యాసం వనపర్తిలోని సేయింట్ థామస్ హైస్కూల్లో పూర్తి చేసింది. రావ్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్, బిఫార్మసి శ్రీసరోజినీ రాములమ్మ ఫార్మసీ కళాశాలలో, ఎంఫార్మసీ ఘట్ కేసర్లోని మథర్ థెరిస్సా ఫార్మసీ కళాశాలలో పూర్తి చేశారు. తల్లిదండ్రుల కష్టాన్ని కళ్లార చూసిన స్వాతి తన కుటుంబ ఉన్నతికి కృషిచేస్తూనే సమాజ సంక్షేమానికి ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ బి, స్వాతిని పీయూ వైస్ ఛాన్స్ లర్, పీయూ రిజిస్ట్రార్, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్, సీఓఈ, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, బోధన, బోధనేతర ఉద్యోగులు అభినందించారు..

## గూడూరు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...దోమ మండలం గూడూరు గ్రామంలోని శ్రీ వీరభద్రసమేత భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానంలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణమహోత్సవంలో పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే గారికి ఆశీర్వచనలు అందించారు.

## రామ గురు స్వామి పాదయాత్ర బృందానికి తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణు గారి అభినందనలు



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణానికి చెందిన రామ గురు స్వామి గారు గత మూడు సంవత్సరాలుగా భక్తి, సేవా భావంతో పాదయాత్రలు చేపడుతూ ప్రత్యేక ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు మూడు సార్లు పాదయాత్రలు విజయవంతంగా నిర్వహించిన ఆయన, ఈసారి సుమారు 1700 కిలోమీటర్ల దూరం ప్రయాణించే మహత్తర యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణు గారు రామ గురు స్వామి గారి బృందాన్ని అభినందిస్తూ, వారి ఆధ్యాత్మిక యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని, భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని ఆకాంక్షించారు.– డాక్టర్ కూన వేణు గారు మాట్లాడుతూ ంరామ గురు స్వామి గారి పాదయాత్ర భక్తి మార్గంలో మాత్రమే కాకుండా, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, ఐక్యతను, మానవతా విలువలను వ్యాప్తి చేయడంలో కూడా ఒక ప్రేరణగా నిలుస్తోంది అని అన్నారు. యువత రామ గురు స్వామి గారి సేవా తపనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు, భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొని రామ గురు స్వామి గారికి శుభాకాంక్షలు తెలిపారు. రామ గురు స్వామి గారి పాదయాత్ర తెలంగాణ సాంస్కృతిక, ఆధ్యాత్మిక గౌరవాన్ని ప్రతిబింబించే యాత్రగా ప్రశంసలు అందుకుంటోంది.

# ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనది

## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కకు సంబందించి , రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకకు ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ల తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ కీలకమైనదని అన్నారు. అదనపు కలెక్టర్ నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.

ఈసమావేశం లో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , జిల్లా పంచాయతి అధికారి జయసుధ ,డి ఆర్ ఓ మంగీలాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర , ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, ఎంపీడీవో లు మండల స్పెషల్ ఆఫీసర్లు, మండలస్తాయి మాస్టర్ ట్రైనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఇండియన్ బ్యాంకు శాఖ ప్రారంభం









సత్యమేవ జయతే/నర్సాపూర్:మెదక్ జిల్లా నర్సాపూర్ లోని బి వి ఆర్ ఐ టి కళాశాల నందు ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ నూతన కార్యాలయమును ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రనీష్ కుమార్ మరియు విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె వి విష్ణు రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు వారుమాట్లాడుతూ..ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఏటీఎం సేవలు కూడా ప్రారంభం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ పి ఎస్ ఎస్ సుధాకర్ రావు , బ్యాంకు మేనేజర్ వై వినయ్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.జోనల్ మేనేజర్ సుధాకర్ రావు మాట్లాడుతూ నర్సాపూర్ టౌన్ రూరల్ ఏరియా ప్రజలు అందరు అగ్రి లోన్ గోల్డ్ లోన్ హోమ్ లోన్ అన్నీ బ్యాంక్ సేవలు పొందవచ్చని ఈ బ్యాంక్ కేవలం ఇంజనీరింగ్ కలశాలకు మాత్రమే కాదు ప్రజలు అందరు అన్నీ బ్యాంక్ లోన్లు పొందవచ్చని తెలిపారు. ప్రజలు అందరు ఇండియన్ బ్యాంకు సేవలు పొందాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్,రాజశేఖర్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ , కృష్ణమోహన్, కాంతారావు కళాశాల వివిధ విభాగ అధిపతులు, హెచ్ ఓ డి ఎస్ ఫాకల్టీ పాల్గొన్నారు.కళాశాల మేనేజర్ శ్రీ బాపిరాజు, టి.ఎల్. ఎన్.సురేష్, ఏవో తదితరులు పాల్గొన్నారు.

# రాంపగోపాలపేట డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు ఉధృతం

## కార్పొరేటర్ తక్షణ చర్య తీసుకోవాలని స్థానికుల డిమాండ్






సత్యమేవ జయతే - సనత్‌నగర్
సనత్‌నగర్ : సనత్‌నగర్ నియోజకవర్గంలోని రాంపగోపాలపేట డివిజన్ ప్రస్తుతం అక్రమ నిర్మాణాల కేంద్రంగా మారిందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జి హెచ్ యం సి) పరిధిలో ఉన్న ఈ ప్రాంతంలో అనుమతుల్లేకుండా భవనాలు నిర్మాణం చెందుతున్నాయని, దీనికి స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల నిర్లక్ష్యం కారణమని ఆరోపిస్తున్నారు.

స్థానికుల ప్రకారం, కొంతమంది మధ్యవర్తులు మరియు రాజకీయ నాయకులు ఈ అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తున్నారని, దీనివల్ల జి హెచ్ యం సికు భారీ ఆదాయ నష్టం వాటిల్లుతోందని తెలిపారు. పలు ఫిర్యాదులు చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు మరియు కార్పొరేటర్ స్థాయిలో ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కార్పొరేటర్‌ను నేరుగా జోక్యం చేసుకొని, ఈ అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజా భద్రత మరియు పట్టణ అభివృద్ధి పరంగా ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరుతున్నారు.

స్థానిక సమాజం హెచ్చరించింది ం ఇప్పటికైనా నియంత్రణ చర్యలు చేపట్టకపోతే రాంపగోపాలపేట డివిజన్‌లో భవిష్యత్తులో పట్టణ నిర్వహణలో తీవ్ర సమస్యలు తలెత్తవచ్చని, అలాగే నిబంధనలు పాటించని నిర్మాణాలు ప్రజల భద్రతకు ముప్పుగా మారవచ్చని.
సమాజం తరఫున ప్రజలు ప్రభుత్వాన్ని, జి హెచ్ యం సి అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను వేడుకున్నారు ం రాంపగోపాలపేటలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకొని, పట్టణ అభివృద్ధి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని.

సత్యమేవ జయతే



## భారీ వర్షంతో మన్సూర్ పూర్ వాగు బొంగిపొర్లుతుతోంది... -పలు మండలాలు రాకపోకలు నిలిచిపోయాయి.....

సత్య మేవ జయతే -నారాయణఖేడ్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మన్సూర్ పూర్ వాగులో భారీ వర్షాలు కారణంగా వరద నీరు ఉదుత్రంగా ప్రవహిస్తోంది. నారాయణఖేడ్ మున్సిపాలిటీ లోని ఏ ఎస్ నగర్ కాలనీలో పూర్తిగా నీరు చేరడంతో చెరువుగా మారింది. ఉదయం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ వర్షంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దీనితో కంగ్టి -సిర్గాపూర్-పిట్లం మార్గంలో రహదారులు మునిగిపోయాయి రాకపోకలు నిలిచిపోయాయి. నారాయణఖేడ్ పట్టణంలోని బాణాపూర్ వాగు పొర్లిపోవడంతో రాకపోకలు ఉదయం నుంచి నిలిచిపోయాయి. సిర్గాపూర్ మండలంలోని వాసర్ వాగు కూడా పొంగిపొరలడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చూచేస్తున్నారు. కంగ్టి మండలంలోని కాకి వాగు, ఊర వాగు, సోమీల వాగు భారీగా ప్రవహిస్తుంది.
భారీ వర్షాల కారణంగా వాగులు పొంగిపొర్లుతున్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నారాయణఖేడ్-కంగ్టి -సిర్గాపూర్- పిట్లం రాకపోకలు నిలిచిపోయాయి. రాత్రి భారీ వర్షాల కారణంగా నారాయణఖేడ్ పట్టణంలోని మనసుల్ పూర్ వాగు పెద్ద ఎత్తున పొరలిపోవడంతో రాత్రి నుంచి మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి. నారాయణఖేడ్ పట్టణంలోని ఏ ఎస్ నగర్ కాలంలో పూర్తిగా చెరువుగా మారింది. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## న్యాయవాదులపై దాడిని నిరిసిస్తూ గోదావరిఖనిలో న్యాయవాదుల ఆందోళన



సత్యమేవ జయతే - గోదావరిఖని గోదావరిఖని : గోదావరిఖనికి చెందిన న్యాయవాది గూళ్ల రమేష్పై దాడి జరిగిన సంఘటనకు నిరసనగా సోమవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆందోళనకు దిగారు. స్థానిక కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం న్యాయవాదులు కోర్టు నుంచి ప్రధాన చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ నిత్యం న్యాయం కోసం పరితపించే న్యాయవాదులపై పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో బీరు సీసాలతో దాడి చేయడం దారుణమన్నారు. రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగి పోతున్నాయని దాడులకు పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, సంయుక్త కార్యదర్శి ముచ్చకుర్తి కుమార్ , క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షుడు దేశెట్టి అంజయ్య, సీనియర్ కార్యవర్గ సభ్యులు పంగ శంకర్, కార్యవర్గ సభ్యులు పులిపాక రాజ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు బల్మూరి అమరేందర్ రావు, మేడ చక్రపాణి, చందాల శైలజ, పెట్టం శ్రీనివాస్ , గోశిక ప్రకాష్ , కోసన శ్రీనివాస్ రావు, వేల్పుల అరుణ్ కుమార్ యాదవ్, అవినాష్, వెంకటేష్, సుజాత, రేష్మ, తిలక్ తదితరులు న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీలో వ్యవసాయ అధికారులు ఈనెలాఖరు వరకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో యూరియా లభ్యత, పంపిణీపై వ్యవసాయ అధికారులతో సోమవారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పీక్ సీజన్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.
జిల్లా నుంచి స్టాక్ పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ ఏఈవో (క్లస్టర్) వారీగా సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజని శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి : కలెక్టర్ హనుమంతరావు



సత్యమేవ జయతే - యాదాద్రి భువనగిరియాదాద్రి భువనగిరి : వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో పల్లె దవాఖానని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. పల్లె దవాఖానలో వైద్యం కోసం వచ్చిన వృద్ధులతో కలెక్టర్ మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. పల్లె దవాఖాన చుట్టూ పిచ్చి మొక్కలు బాగా పెరిగి ఉండటంతో వెంటనే చెట్లను తొలగించి శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం రేణికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

### భూక్యా జాన్సన్ నాయక్

సత్యమేవ జయతే - ఇంద్రవెల్లి
ఇంద్రవెల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి అని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కాన్సే ఫంక్షన్ హాల్ లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. విజయం కోసం పక్కా ప్రణాళికతో ప్రజల ముందుకు వెళ్లాలని సూచించారు.
అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల ముందుకు వెళ్లి ఓటు అడిగే పరిస్థితి లేదని, మనమంతా ధైర్యంగా ముందుకెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా రన్నారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మారుతిపటేల్ డోంగ్రే, మాజీ ఎంపీపీ పోటే శోభాబాయి, నాయకులు అంజద్ జిలానీ బేగ్, సుఫియాన్, విజయ్ కుమార్, గణేష్ టోహారే, పుర్క బాపురావ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒడిస్సా నుంచి తెలంగాణకు గంజాయి ఎగుమతి

**- నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు**

**- గంజాయి విక్రయిస్తున్న ఇద్దరూ నిందితుల అరెస్టు**

**- 7.700 కిలోల ఎండు గంజాయి స్వాధీనం**

సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం నిజామాబాద్ నగరంలో దాడులు నిర్వహించింది. ఒడిస్సా రాష్ట్రంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తరలించిన ముఠాను ఎక్సైజ్ టీంను అధికారులు సోమవారం పట్టుకున్నారు. నగరంలోని ఓ ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు వచ్చిన ముగ్గురిని ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టుబడిన వారి వద్ద నుండి 7 కిలోల 700 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.



పట్టుబడిన ముగ్గురిలో ఒకరు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మైనర్ బాలుడిగా ఎక్సైజ్ పోలీసులు వెల్లడించారు. మిగతా ఇద్దరు సిరికొండ ప్రాంతానికి చెందిన వోలం వంశీ, తౌర్ తరుణ్ వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసేందుకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్హెచ్ఓకు అప్పగించినట్లు అధికారుల పేర్కొన్నారు. ఒడిస్సా రాష్ట్రంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి నిజామాబాద్ జిల్లాలో ఎక్కువ ధరకు విక్రయించి డబ్బులు సంపాదించాలని నిందితులు విచారణలో వెల్లడించినట్లు తెలిపారు.
ఈ గంజాయి విక్రయిస్తున్న నిందితులను పట్టుకునేందుకు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రామ్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు నారాయణరెడ్డి, రాజన్న,భూమన్న, కానిస్టేబుళ్లు భోజన్న, విష్ణు, అవినాష్ ,శ్యామ్, సాయి, ఉత్తం, రామ్ బచ్చన్, ఆశన్న, లక్ష్మణ్, గంగారం,మంజుల, సుకన్య కృషి చేశారని ఈ సందర్భంగా వారిని అధికారులు అభినందించారు.

# బీజేపీని వ్యతిరేకించే వారితోనే మా పొత్తు : మెచ్చా వెంకటేశ్వర్లు

సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : బీజేపీని ఓడించేందుకు కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని, బీజేపీకి వ్యతిరేకంగా కలిసి వచ్చే వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామని సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మెచ్చా వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలోని మంచికంటి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని, ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా ఎన్నికలకు సిద్ధమవుతామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు ఒకే నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల గందరగోళం నెలకొనే పరిస్థితి ఉందని, దీనిపై ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని కోరారు. బీజేపీతో అధికార భాగస్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా తాము పొత్తు పెట్టుకోమని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తాము 120 సర్పంచ్, 80 ఎంపీటీసీలు, 8 ఎంపీపీ, 8 జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయాలని అనుకుంటున్నామని, పొత్తు ప్రతిపాదనకు ఒప్పుకునే పార్టీలతో కలిసి పోటీ చేస్తామని,




లేనిపక్షంలో ఒంటరిగానే పోటీ చేస్తామని తెలిపారు. గతంలో సీపీఎం గెలిచిన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ది అవార్డులను సైతం పొందామని, సుపరిపాలన అందించే సీపీఎంకు పట్టం కట్టాలని ప్రజలను ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కె.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి




సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : వరంగల్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 10, 11, 12 తేదీలలో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని జాతీయ నాయకుడు పి.మహేష్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వి. శ్రీకాంత్, పొడపంగి నాగరాజు పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్క్లబ్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమాల పురిటి గడ్డైన ఉస్మానియా యూనివర్సిటీలో 1970వ దశకంలో భగత్‌సింగ్, చేగువేరా వీరోచిత పోరాటాల స్ఫూర్తితో, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల ఒరవడిని కొనసాగిస్తూ పురుడు పోసుకున్న ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం శాస్త్రీయ విద్యాసాధన, సమసమాజస్థాపనే లక్ష్యంగా, సమాజంలో ఉన్న అన్ని అసమానతలకు వ్యతిరేకంగా, అందరికీ సమానమైన, నాణ్యమైన విద్యకోసం పోరాడుతుందన్నారు. ఈ లక్ష్యసాధనలో రాజ్యహింసకు కామ్రేడ్ జార్జిరెడ్డి, జేసీఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి లాంటి ఎందరో విద్యార్థి యువకిశోరాలు ఈ వ్యవస్థ మార్పు కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. అంతర్జాతీయంగా, జాతీయంగా నేడు సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం తీవ్రమైన సంక్షోభంలో ఉందని, అమెరికా ఇజ్రాయిల్ దేశాలు యుద్ధ ఉన్మాదంతో పాలస్తీన దేశంపై వైమానిక దాడులు చేస్తూ ఆ దేశ ప్రజల హననానికి పాల్పడుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారావు రాజేశ్వర్, శ్రీకాంత్, సహాయ కార్యదర్శి మస్తాన్, రాష్ట్ర కోశాధికారి కూతాటి రాణాప్రతాప్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రం అజయ్, మద్రి మహేష్,

సత్యమేవ జయతే



# బంగారం ధరలకు రెక్కలు



**రూ.1.30 లక్షలు దాటిన 10 గ్రాముల పసిడి ధర**

**ఇవాళ ఒక్కరోజే రూ.9,700 పెరిగిన 10 గ్రాముల బంగారం ధర**

దేశంలో బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. ఇవాళ (సోమవారం) ఒక్కరోజే 10 గ్రాముల బంగారం ధర రూ.9,700కు పైగా పెరిగింది. దీనితో ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1.30 లక్షలు దాటింది. మరోవైపు వెండి ధరలు కూడా ఆల్టైమ్ రికార్డు స్థాయిలో పెరిగాయి. ఇవాళ కిలో వెండి ధర ఏకంగా రూ.7,400 పెరిగి రూ.1,57,400కు చేరింది.

అమెరికా షట్డౌన్ కావడం సహా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉందనే అంచనాలే ఇందుకు కారణం. వీటికి తోడు అంతర్జాతీయ రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, ట్రంప్ టారిఫ్లు, కేంద్రీయ బ్యాంకుల బంగారం కొనుగోళ్లు కలగలిసి బంగారం ధరలు ఆకాశమే హద్దుగా పెరుగుతున్నాయి.

నగరాల వారీగా నేటి బంగారం ధరలు:

ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1.30 లక్షలు.

హైదరాబాద్లో 10 గ్రాముల (24 క్యారెట్స్) స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,26,674గా ఉంది. 10 గ్రాముల (22 క్యారెట్స్) బంగారం ధర రూ.1,16,117.

విజయవాడలో 10 గ్రాముల (24 క్యారెట్స్) స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,26,674గా ఉంది. 10 గ్రాముల (22 క్యారెట్స్) బంగారం ధర రూ.1,16,117.

విశాఖపట్నంలో 10 గ్రాముల (24 క్యారెట్స్) స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,26,674గా ఉంది. 10 గ్రాముల (22 క్యారెట్స్) బంగారం ధర రూ.1,16,117.

ముంబయిలో 10 గ్రాముల (24 క్యారెట్స్) స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,20,770గా ఉంది. 10 గ్రాముల (22 క్యారెట్స్) బంగారం ధర రూ.1,10,770.

వీటికి తోడు కొనుగోలుదారులు జీఎస్టీ, మేకింగ్ ఛార్జెస్ అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు:

ఇంటర్నేషనల్ మార్కెట్లో సోమవారం ఔన్స్ బంగారం ధర 3,900 డాలర్లు దాటింది. యూఎస్లో స్పాట్ గోల్డ్ ధర ఆల్టైమ్ రికార్డ్ హై 3,924.39 డాలర్లకు పెరిగి, తరువాత 3,922 డాలర్ల వద్ద స్థిరపడింది. మొత్తంగా చూసుకుంటే, గత కొన్ని నెలలో బంగారం ధర 50 శాతం మేర పెరిగింది. అంతేకాదు ఇకపై కూడా పసిడి ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఔన్స్ బంగారం ధర ప్రస్తుత స్థాయి నుంచి ఏకంగా 4,800 డాలర్లకు పెరిగే అవకాశం ఉందంటున్నారు. అంటే బంగారం ధర 26 శాతానికిపైగా పెరిగే ఛాన్స్ ఉందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

తగ్గుతున్న గోల్డ్ బిజినెస్:

బంగారం ధరలు ప్రతిరోజు రికార్డు స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనుకాడుతున్నారని, ఫలితంగా క్రయవిక్రయాలు బాగా తగ్గున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. పసిడి రేట్లు పెరుగుతుండడంతో మహిళలు ఇతర ఆభరణాల వైపు మళ్లుతున్నారని వారు చెబుతున్నారు.

రిస్క్ ఉంది - జర జాగ్రత్త:

ప్రస్తుతం బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. చాలా మంది వివాహాది శుభకార్యాల కోసం షాపింగ్ చేస్తున్నారు. అయితే బులియన్ మార్కెట్లో ఒడిదొడుకులు చాలా సహజం. అందుకే పెరుగుతున్న ధరలు మార్కెట్లో భయాన్ని కూడా సృష్టిస్తున్నాయి. ఇప్పుడు అధిక ధరకు బంగారం కొన్నవారు, రేట్లు తగ్గిన తర్వాత ఇబ్బందిపడే అవకాశం ఉందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు.

## పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను ఏర్పచుకోవాలి : ప్రవీణ్ కుమార్




సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను ఏర్పచుకుని పట్టుదల, క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఇంపాక్ట్ మోటివేషనల్ ట్రైనర్ దెందె ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ అఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ వికాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ ను నిత్య సాధన చేయడంతో మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని ఉన్నత శిఖరాలకు చేరుకుని దేశానికి సేవ చేయాలని సూచించారు.

పఠనం, క్రీడలు, సేవా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి యువ వికాసలో భాగమేనన్నారు. విద్యార్థులు విద్యా నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. సామాజిక ఎదుగుదలకు యువ వికాస కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంబటి అంజయ్య, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యాయులు కొంక అంథోని, చిన్ని శ్రీనివాస్, విఠల్, ఎండీ.అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు.

## ఖాతాదారులు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి : జీఎం ప్రణీష్ కుమార్





సత్యమేవ జయతే - నర్సాపూర్ నర్సాపూర్ : ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రణీష్ కుమార్ , విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కే.వీ విష్ణు రాజు సూచించారు.

సోమవారం నర్సాపూర్ లోని బివిఆర్ఐటి కళాశాలలో ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ నూతన కార్యాలయాన్ని ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రనీష్ కుమార్ , విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె వి విష్ణు రాజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇండియన్ బ్యాంకులో ఏటీఎం సేవలు కూడా ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ పి ఎస్ ఎస్ సుధాకర్ రావు , బ్యాంకు మేనేజర్ వై వినయ్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐపై దాడి హేయమైన చర్య: జేబీపీ



సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడిని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది యెర్రా కామేశ్ తీవ్రంగా ఖండించారు. న్యాయవ్యవస్థ గౌరవం కోసం ప్రజలు, సామాజిక ఉద్యమకారులు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.ఇది వ్యక్తి మీద జరిగిన దాడి మాత్రమే కాదని.. మొత్తం న్యాయవ్యవస్థపై, రాజ్యాంగ విలువలపై జరిగిన దాడిగా తాము భావిస్తున్నామని యెర్రా కామేశ్ తెలిపారు. ఈ దుశ్చర్య న్యాయవృత్తి గౌరవాన్ని దెబ్బతీయడానికి, న్యాయ స్వాతంత్ర్యాన్ని క్షీణింపజేయడానికి చేసిన కుట్రగా అభివర్ణించారు. న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యమని అన్నారు. ప్రజలందరూ న్యాయవ్యవస్థను విశ్వసిస్తూ ప్రజలందరూ నిరసన తెలపాలని కోరారు.న్యాయమూర్తులపై దాడి అంటే న్యాయం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని యెర్రా కామేశ్ అన్నారు. అందువల్ల న్యాయవృత్తి గౌరవం రక్షణలో మనందరం ఏకమై నిలుద్దామని అన్నారు. మతోన్మాదుల దుశ్చర్యలు నశించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆర్.ఆర్.ఆర్. లైన్‌మెంట్ వ్యతిరేక ధర్నాకు రైతుల యత్నం %-% ముందస్తు అరెస్టులు






సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా/నవాబుపేట: రీజినల్ రింగ్ రోడ్ (ఆర్.ఆర్.ఆర్.) లైన్‌మెంట్ మార్పు కోసం ఉద్యమానికి సిద్ధమైన నవాబుపేట ప్రాంత రైతులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద ధర్నా పెట్టేందుకు రైతులు బయలుదేరే ముందు పోలీసులు తెల్లవారుజామునే గ్రామాల్లో బందోబస్తు పెంచి, పలువురు రైతులను అరెస్ట్ చేశారు. దీంతో జిల్లాలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.రైతుల ప్రకారం, తాము శాంతియుతంగా తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో బయలుదేరేందుకు సిద్ధమయ్యామని పేర్కొన్నారు. “మేము ఎలాంటి చట్టవ్యతిరేక చర్య చేయలేదు, అయినా పోలీసు బలగాలు ఇళ్ల వద్దకు చేరుకొని, ఎలాంటి కారణం లేకుండా అదుపులోకి తీసుకున్నారు,” అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

“దొంగలను పట్టుకున్నట్టుగా అరెస్టులు” ు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ రైతుల అరెస్టులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “రైతులు దొంగతనం చేయలేదు, దోపిడీ చేయలేదు, రోడ్లపై హింసకు దిగలేదు. అయినా దొంగలను పట్టుకున్నట్టుగా అరెస్టు చేయడం ఎలా న్యాయం?” అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న రైతులపై ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తున్నాయని ఆయన విమర్శించారు.అనంతరం ఆయన స్థానిక ప్రజాప్రతినిధుల వ్యవహారంపై కూడా ఘాటుగా వ్యాఖ్యానించారు. “రైతుల భూములు పోతుంటే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎక్కడ? ఈ చర్యలు స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడితోనా, లేక సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకైనా?” అని మండిపడ్డారు.మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మద్దతు వెల్లడిరైతులు తమ సమస్యలను వివరించేందుకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలవడానికి బయలుదేరే ప్రయత్నంలో ఉండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారని మెతుకు ఆనంద్ తెలిపారు. ఈ పరిణామంపై సబితా ఇంద్రారెడ్డి కూడా స్పందించారు. ఉద్యమకారుడు శాంతి కుమార్ ఆమెకు సమాచారం ఇవ్వడంతో, ఆమె వెంటనే నవాబుపేట పోలీస్ స్టేషన్‌లో ఉన్న రైతులతో ఫోన్ ద్వారా మాట్లాడారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఆర్.ఆర్.ఆర్. లైన్‌మెంట్ మార్పు కోసం చేస్తున్న రైతుల డిమాండ్‌ను తాను సమర్థిస్తున్నానని, ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ఎవరు హరించలేరని అన్నారు.

## చిట్టిగిద్ద లో విషాద ఘటన కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య..



సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా /నవాబ్ పేట్ : నవాబుపేట మండలం చిట్టి గిద్ద గ్రామ శివారులో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. రాములు అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం స్థానికులను షాక్‌కు గురి చేసింది.ప్రాథమిక సమాచార ప్రకారం, రాములు కొంతకాలంగా కుటుంబ సమస్యలతో మానసికంగా ఒత్తిడికి గురయ్యాడని స్థానికులు చెబుతున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అద్భుతం సృష్టించిన స్టాక్.. రూ.1 లక్ష పెట్టుబడిని రూ.1.84 కోట్లుగా మార్చింది!

గత నెలలోనే ఈ స్టాక్ 90% కంటే ఎక్కువ పెరిగింది. సరళంగా చెప్పాలంటే, ఎవరైనా ఒక నెల క్రితం రూ.100,000 పెట్టుబడి పెట్టి ఉంటే వారి ఖాతాలో ఈరోజు రూ.190,000 ఉంటుంది. దీని అర్థం కేవలం ఒక నెలలోనే..ఈ రోజుల్లో స్టాక్ మార్కెట్ బూమ్‌ను ఎదుర్కొంటోంది. అంటే చాలా కంపెనీల షేర్లు పెరుగుతున్నాయి. పెట్టుబడిదారులు భారీగా సంపాదిస్తున్నారు. కానీ ఈ బూమ్ మధ్య ఒక చిన్న కంపెనీ షేర్లు మిమ్మల్ని ఆశ్చర్యపరిచే సంచలనాన్ని సృష్టించాయి. ఆ కంపెనీ పేరు ఇండో థాయ్ సెక్యూరిటీస్ లిమిటెడ్. ఒకప్పుడు 2 రూపాయల కంటే తక్కువ ధర పలికిన ఈ కంపెనీ షేర్లు ఇప్పుడు పెట్టుబడిదారులను లక్షాధికారులుగా మార్చాయి. దీని స్టాక్ చూపరులు కూడా ఆశ్చర్యపోయేంత లాభాలను ఆర్జించింది.ఒక నెలలో డబ్బు రెట్టింపు:ముందుగా ఇటీవలి పరిస్థితి గురించి మాట్లాడుకుందాం. గత నెలలోనే ఈ స్టాక్ 90% కంటే ఎక్కువ పెరిగింది. సరళంగా చెప్పాలంటే, ఎవరైనా ఒక నెల క్రితం రూ.100,000 పెట్టుబడి పెట్టి ఉంటే వారి ఖాతాలో ఈరోజు రూ.190,000 ఉంటుంది. దీని అర్థం కేవలం ఒక నెలలోనే రూ.90,000 ప్రత్యక్ష లాభం. ఈరోజు, సోమవారం కూడా ఇది 3.31% లాభపడి రూ.315ను అధిగమించింది.ఒక సంవత్సరం అంచనాలను పరిశీలిస్తే ఈ స్టాక్ అద్భుతంగా పనిచేసింది. ఇది కేవలం ఒక సంవత్సరంలోనే పెట్టుబడిదారుల రాబడిని దాదాపు నాలుగు రెట్లు పెంచింది. అంటే, ఒక సంవత్సరం క్రితం రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన వ్యక్తి ఇప్పుడు దాదాపు రూ.4 లక్షలు సంపాదించాడు. ఇది చాలా అద్భుతమైన లాభం. ప్రజలు ఇప్పటికే ఈ స్టాక్ గురించి మాట్లాడుతున్నారు. సోమవారం ఇది రూ.ప317 ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని కూడా తాకింది. దీని జోరు ఇంకా ఆగలేదని సూచిస్తుంది.ఐదు సంవత్సరాలు వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ స్టాక్ నిజమైన విలువ స్పష్టమవుతుంది. నమ్మడం కష్టం. కానీ ఈ స్టాక్ ఐదు సంవత్సరాలలో 18,300% కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ స్టాక్ విలువ కేవలం రూ.1.71. రూ.2 కంటే తక్కువ. ఈ రోజు మీరు కేవలం ఒక క్యాండీ కూడా పొందలేని ధర. నేడు, దాని ధర రూ.315 కంటే ఎక్కువ. ఆ సమయంలో ఈ స్టాక్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టడానికి ధైర్యం చేసిన ఎవరైనా తమ డబ్బు రూ.18.4 మిలియన్లకు పైగా పెరగడం చూసి ఉండేవారని ఊహించుకోండి. కేవలం రూ.1 లక్ష పెట్టుబడి ఐదు సంవత్సరాలలో రూ.18.3 మిలియన్లకు పైగా లాభాన్ని ఆర్జించింది.

## డీజే సౌండ్ ఎక్కువ పెట్టుకొని డాన్స్ చేస్తున్నారా? - ప్రమాదం పొంచి ఉందంటున్న నిపుణులు!



పండుగైనా, పార్టీ అయినా నేటి తరానికి డీజే ఉండాల్సిందే! గంటలపాటు పెద్దశబ్దాల నడుమ గంతులు వేయాల్సిందే! అయితే ఇలా అధిక శబ్దాలను దగ్గర నుంచి గంటల తరబడి వినడం వల్ల శాశ్వత వినికిడి లోపం బారిన పడడం లాంటి సమస్యలు ఇప్పుడు ఎక్కువయ్యాయి. వీరిలో అధికంగా చిన్నారులు, యువత ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రధానంగా వేడుకల వేళ వినియోగించే డీజే శబ్దాలు వినికిడి శక్తిని పూర్తిగా హరిస్తున్నాయి. కొంత మంది యువత మద్యం మత్తులో, ఆనందంతో గంటల తరబడి డీజే పక్కనే నిలబడి నృత్యాలు చేస్తూ, వైకల్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో శబ్ద తీవ్రత తగ్గించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనో ఇప్పుడు తెలుసుకుందాం!

చాలా ముఖ్యం : చెవిలో మూడు భాగాలుంటాయని నిపుణులు చెబుతున్నారు. బయట, మధ్య, లోపలి చెవి. వీటిలో శబ్దాలను గ్రహించి, మెదడుకు పంపించి వినేలా చేయడంలో కీలకంగా ఉండేది లోపలి చెవిలో ఉండే కాక్లియా. ఇదే ప్రధాన శ్రవణ గ్రాహకం అంటున్నారు. దీనిపై ఉండే సున్నితమైన గ్రాహకాలకు డామేజ్ జరగకుండా చూసుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. శబ్దాలు చాలా బిగ్గరగా, ఎక్కువసేపు ఉన్నప్పుడు హానికరం కావచ్చని, ఈ శబ్దాలు లోపలి చెవిలోని సున్నితమైన నిర్మాణాలను దెబ్బతీస్తాయని, శబ్దం-ప్రేరిత వినికిడి నష్టం (%చీ×నూ%) కు కారణమవుతాయని అధ్యయనంలో పేర్కొంది.

ఎంత శబ్దాలను వినొచ్చు : సాధారణంగా 70 డెసిబుల్స్ లోపు ఉండే శబ్దాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చెవులు వినగలవని, అదే 85 డెసిబుల్స్ దాటే శబ్దాలను వినడం వల్ల వినికిడి లోపం బారినపడతారని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో 85 డెసిబుల్స్ పైగా ఉండే శబ్దాలను రెండు గంటలకు మించి వినకూడదని, అదే 100 డెసిబుల్స్ దాటితే 15 నిమిషాలకు మించి ఎట్టి పరిస్థితుల్లోనూ వినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో పేర్కొంది. ఇందుకు విరుద్ధంగా వినియోగిస్తున్న డీజే శబ్దాలు వింటే చాలా ప్రమాదకరమంటున్నారు నిపుణులు.

హెడ్‌ఫోన్స్ మంచి కంపెనీలకు చెందిన నాణ్యమైనవి మాత్రమే వాడాలి. ఒంటరిగా ఉన్నప్పుడు హెడ్‌ఫోన్, ఇయర్‌ఫోన్ల కంటే, ఫోన్ స్పీకర్‌ను ఉపయోగించడం మేలు. అలాగే ల్యాప్‌టాప్, కంప్యూటర్, ఫోన్లకు హెడ్‌ఫోన్ , ఇయర్ బడ్స్‌ను పెట్టుకుని వినేటప్పుడు 60 డెసిబుల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదు. అలాగే బాణసంచా కాల్చే సమయంలో కొబ్బరినూనెలో దూది తడిపి, బాగా పిండేసి చెవిలో పెట్టుకుంటే, శబ్ద ప్రభావం కనీసం 30 శాతం తగ్గుతుంది. అధిక శబ్దాల మధ్య ఉండాల్సి వస్తే, శబ్దాన్ని నిరోధించేందుకు చెవి రక్షణ పరికరాలను వాడాలి-డాక్టర్ సింగరి ప్రభాకర్, ఈఎన్‌టీ వైద్య నిపుణులు

తాత్కాలిక వినికిడి లోపం : 85 కంటే ఎక్కువ శబ్దానికి అకస్మాత్తుగా లేదా ఎక్కువసేపు గురికావడం, అలా వచ్చే శబ్దం వల్ల వినికిడి లోపం సంభవించవచ్చని %ూఎవతీఱఝఱ అధ్యయనంలో పేర్కొంది. అక్కడ ఐదు నిమిషాలకు మించి ఉన్నప్పుడు, కొంతసేపు ఏ శబ్దాలు వినబడవని తెలిపారు. అలాగే, డీజే పక్కన కూడా ఐదు నిమిషాలు దాటి ఉంటే, ఇలాగే అవుతుందంటున్నారు నిపుణులు. దీనినే తాత్కాలిక వినికిడి లోపం అని, ఓ రెండు మూడు గంటల తర్వాత మళ్లీ సాధారణస్థితికి వస్తుందని వివరించారు.

శాశ్వత వినికిడి లోపం : ప్రస్తుతం డీజేల శబ్దాలను కనీసం 100-130 డెసిబుల్స్ వరకూ పెట్టి మోత మోగిస్తున్నారు. ఇంత తీవ్రమైన శబ్దాల వద్ద ఓ రెండు గంటలు ఉంటే చాలు, శాశ్వతంగా వినికిడి శక్తిని కోల్పోతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొంతమంది ఏకంగా 90 డెసిబుల్స్ వరకూ శబ్దాలను వినలేనంత శాశ్వత లోపం ఏర్పడుతోందంటున్నారు. ఈ క్రమంలో కొంతమంది 85 డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్దాలను హెడ్‌ఫోన్స్ పెట్టుకుని వినేవాళ్లు 40 నుంచి 50 డెసిబుల్స్ వరకూ వినే శక్తిని కోల్పోతున్నారని తెలిపారు.

వినికిడి కోల్పోతే : వినికిడి శక్తిని కోల్పోయిన వారిలో కొంతకాలానికి మానసిక సమస్యలు తీవ్రమవుతున్నాయని డాక్టర్లు సూచిస్తున్నారు. చెవిలో గుయ్ మంటూ చికాకు కలిగించే శబ్దంతో విసుగు, నిద్రలేమి, తలనొప్పి సహా ఆర్థికంగానూ తీవ్ర భారం పడుతుందంటున్నారు.

ఏ శబ్దాలు ఎంత డెసిబుల్స్ :
మాట్లాడేటప్పుడు -60 డెసిబుల్స్
ట్రాఫిక్‌లో వాహనాల శబ్దాల మధ్య -80 డెసిబుల్స్
డీజే శబ్దం - 110-130 డెసిబుల్స్
బాణసంచాలో కాల్చే తీవ్రమైన బాంబులు 120-140 డెసిబుల్స్

## రోజూ "అల్లం" తింటే ఏమవుతుంది? - నిపుణుల సమాధానమిదే!

మనం రోజూ వంటకాల్లో ఉపయోగించే అల్లంలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అల్లంలో వాపు, మంట లక్షణాలను తగ్గించే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, వికారాన్ని తగ్గించే శక్తి పుష్కలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థరైటిస్, అలర్జీ వంటి వాటిని అదుపులో ఉంచేందుకు అల్లం బాగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇక మహిళలకు నెలసరి సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో అల్లం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో మరింత వివరంగా ఇప్పుడు తెలుసుకుందాం!జీర్ణక్రియకు సహాయపడుతుంది : అల్లం జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుందని, జీర్ణాశయం నుంచి ఆహారం వేగంగా కదలడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు. అలాగే, గర్భధారణ సమయంలో వచ్చే ఉదయపు వికారం, ప్రయాణంలో వచ్చే మోషన్ సిక్‌నెస్, కీమోథెరపీ తర్వాత వచ్చే వికారాన్ని తగ్గించడంలో అల్లం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుందని అధ్యయనంలో పేర్కొంది.వాపును తగ్గిస్తుంది : ఇందులో జింజెరోల్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయని, ఇవి బాడీ పెయిన్స్, వాపును తగ్గిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కీళ్ల వాపు, ఆర్థరైటిస్ కారణంగా వచ్చే నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. అంతేకాకుండా నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపు నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంలో కూడా ఇది ప్రభావవంతంగా పనిచేస్తుందని వివరించారు.

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది : అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అందుకే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సాధారణ అనారోగ్యాల లక్షణాలను తగ్గించడంలో, శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఇందులోని యాంటీ మైక్రోబయల్ లక్షణాల వల్ల కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని తెలిపారు.

గుండె ఆరోగ్యానికి : అల్లంలోని పోషకాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయని అధ్యయనంలో పేర్కొంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు రక్త ప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు దోహదం చేస్తుందని, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు.

రక్తంలో చక్కెర నియంత్రణ : అల్లం రక్తంలో చక్కెర స్థాయిలు, ఇన్సులిన్ సెన్సిటివిటీ, లిపిడ్ ప్రొఫైల్‌లపై ప్రయోజనకరమైన ప్రభావాలను కలిగి ఉంటుందంటున్నారు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, డయాబెటిస్ ఉన్నవారిలో మొత్తం గ్లైసెమిక్ నియంత్రణను మెరుగుపరచడంలో సహాయపడుతుందని వివరించారు. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో అల్లం పాత్రను జింజెరాల్ కూడా వివరించగలదని, టైప్ 2 డయాబెటిస్ దీర్ఘకాలిక ఆరోగ్య ప్రభావాలను నియంత్రించడంలో ఇది కీలకమని అధ్యయనంలో పేర్కొంది.

%మెదడు పనితీరు : అల్లం మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని, వయస్సు సంబంధిత అభిజ్ఞా క్షీణత నుంచి కాపాడుతుందని పలు అధ్యయనాల్లో తేలింది. దీని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మెరుగైన జ్ఞాపకశక్తి, అభిజ్ఞా పనితీరుకు దోహదం చేస్తాయని చెబుతున్నారు. అల్లం సాధారణంగా చాలా మందికి సురక్షితమే అయినప్పటికీ, కొన్ని మందులు వాడేవారికి లేదా లేదా నిర్దిష్ట ఆరోగ్య పరిస్థితులు ఉన్న వ్యక్తులకు తగినది కాకపోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# చేతులు, కాళ్లలో 'ఈ లక్షణాలు' కనిపిస్తున్నాయా?

# లివర్ డేంజర్‌లో ఉందని అర్థమట!





కాలేయం శరీరంలో రెండవ అతిపెద్ద అవయవం. ఇది విష పదార్థాలను శుభ్రపరచడంతో పాటు జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి దోహదపడుతుంది. ఈ క్రమంలో లివర్ వ్యాధి అనేది కాలేయ పనితీరును దెబ్బతీసే ఏ పరిస్థితినైనా సూచిస్తుందంటున్నారు నిపుణులు. దీనికి వైరస్‌లు, మద్యపానం, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, జన్యుపరమైన సమస్యలు, ఊబకాయం, టాక్సిన్స్ వంటివి కారణాలుగా ఉండవచ్చని పేర్కొన్నారు. మన శరీరం కొన్నిసార్లు లివర్ వ్యాధికి సంబంధించిన అసాధారణ హెచ్చరిక సూచికలను చేతులు, కాళ్లపై చూపిస్తుందని తెలిపారు. ఈ ప్రారంభ సూచికలను గుర్తించడం వల్ల సరైన చికిత్స పొందడానికి వీలు కల్పిస్తుందంటున్నారు. ఈ క్రమంలో కాలేయం ఆరోగ్యం క్షీణించినప్పుడు సూచించే సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!అరచేతులు ఎర్రబడటం : కాలేయ వ్యాధి ముదిరే కొద్దీ, అది రక్త ప్రసరణ, హార్మోన్లు, పోషక స్థితిని ప్రభావితం చేస్తుందని, ఇది వివిధ మార్గాల్లో కనిపిస్తుందని %ఎశ్రీవజవశ్రీఖఅసఎశ్రీఱఅఱఎ% అధ్యయనంలో పేర్కొంది. అందులో భాగంగానే అరచేతులు ఎరుపు రంగులోకి మారతాయని పేర్కొంది. బొటనవేలు, చిటికెన వేలు కింద ఉన్న చర్మం ప్రాంతం అసాధారణంగా ఎరుపు రంగును చూపుతుందని, ఇది రెండు చేతుల్లోనూ సమరూపంగా ఉంటుందని వివరించారు. కాలేయం దెబ్బతినడం వల్ల హార్మోన్ల ప్రాసెసింగ్‌లో సమస్యలు ఏర్పడతాయని, దీనివల్ల చర్మానికి దగ్గరగా ఉండే రక్తనాళాలు విస్తరించి, ఎరుపు రంగు వస్తుందని చెబుతున్నారు. సాధారణంగా పామర్ ఎరిథెమా ఉన్నవారికి నొప్పి లేదా దురద ఉండదని, ఈ లక్షణం ముఖ్యంగా సిర్రోసిస్ ఉన్న రోగులలో తరచుగా కనిపిస్తుందని తెలిపారు. గాయాలు లేదా అలెర్జీ లేకుండా అరచేతులు నిరంతరం ఎర్రగా ఉంటే, వెంటనే లివర్ పనితీరు పరీక్ష చేయించుకోవాలని సూచిస్తున్నారు.స్పైడర్ వెయిన్స్ : లివర్ వ్యాధి ఉన్నప్పుడు, చర్మంపై చిన్న సాలీడు గూడు నమూనాల్లో రక్తనాళాలు కనిపిస్తాయి. వీటిని స్పైడర్ యాంజియోమాస్ అంటారు. ఇవి సాధారణంగా చేతులు, కాళ్లపై కనిపిస్తాయంటున్నారు నిపుణులు. లివర్‌కు రక్త ప్రవాహం, హార్మోన్లను నిర్వహించడంలో ఇబ్బంది ఏర్పడటం వల్ల ఈ రక్తనాళాలు ఉబ్బి, చర్మం కింద అసాధారణ పెరుగుదలను సృష్టిస్తాయని పేర్కొన్నారు. ఒకటి లేదా రెండు స్పైడర్ వెయిన్స్ ఉండటం సహజమే, కానీ అవి త్వరగా విస్తరిస్తే, అది కాలేయ నష్టం లేదా సిర్రోసిస్‌ను సూచిస్తుందని అంటున్నారు.

వాపు : కాళ్లు, చీలమండలలో వాపు లక్షణాలు కనిపిస్తాయని %ఝఎశీఎశ్రీఱఅఱఎ% అధ్యయనంలో పేర్కొంది. దీనిని ఎడెమా అని పిలుస్తారు. లివర్ దెబ్బతినడం వల్ల అల్బుమిన్ అనే ప్రోటీన్‌ను తగినంతగా ఉత్పత్తి చేయదని, ఇది రక్తనాళాలలో ద్రవాన్ని నిలుపుకోవడానికి దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అల్బుమిన్ తక్కువగా ఉన్నప్పుడు, ద్రవం చుట్టుపక్కల కణజాలంలోకి చేరి వాపుకు దారితీస్తుందని పేర్కొన్నారు. దీంతో చర్మం బిగుతుగా, కాళ్లు బరువుగా అనిపిస్తాయని తెలిపారు. ఒకవేళ పాదాలు, చీలమండలలో నిరంతరంగా వాపు ఉంటే సంబంధిత డాక్టర్లు సంప్రదించాలని సూచిస్తున్నారు.

చేతులు, పాదాలు పసుపు రంగులోకి మారడం : కామెర్లు అనేది కాలేయ వ్యాధికి అత్యంత సాధారణ సూచిక. చర్మం, కళ్లు, అలాగే చేతులు, పాదాల అరికాళ్లు పసుపు రంగులోకి మారతాయని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, ఎర్ర రక్త కణాలు విచ్ఛిన్నమైనప్పుడు ఉత్పత్తి అయ్యే బిలిరుబిన్ అనే పదార్థంను కాలేయం సరిగ్గా తొలగించలేకపోతే, అది రక్తంలో పేరుకుపోయి పసుపు రంగు మార్పును కలిగిస్తుందని తెలిపారు. చేతులు, పాదాలు పసుపు రంగులో కనిపిస్తే, లివర్ తీవ్రంగా దెబ్బతిందని హెచ్చరిస్తున్నారు. అలాగే మలం, మూత్రం రంగులో మార్పులు కనిపిస్తాయని %ఎవస-శ్రీఱఅవజూశ్రీబం% అధ్యయనంలో పేర్కొంది.చేతులు, పాదాలలో దురద : చేతులు, పాదాలపై ఎటువంటి దద్దుర్లు లేకుండా వివరించలేని దురద వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, రాత్రి సమయంలో దురద తీవ్రమవుతుందని పేర్కొన్నారు. కాలేయం పైత్యరసాన్ని సరిగ్గా బయటకు పంపలేకపోవడం వల్ల, రక్తంలో పైత్య లవణాలు అధికమవుతాయని వివరించారు. దీంతో ఈ లవణాలు చర్మం కింద పేరుకుపోయి, దురదకు కారణమవుతాయని చెబుతున్నారు. పొడి చర్మం లేదా అలెర్జీల కారణంగా కాకుండా నిరంతరంగా దురద ఉంటే, వెంటనే కాలేయ పనితీరును పరీక్షించుకోవాలని సలహా ఇస్తున్నారు. కాలేయం ఆరోగ్యానికి సంబంధించి ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రోజంతా ఏసీలోనే పనిచేస్తున్నారా?

# - ఈ జాగ్రత్తలు తప్పనిసరంటున్న నిపుణులు!

ప్రస్తుతం వేడి నుంచి ఉపశమనం పొందడానికి ప్రజలు తరచుగా ఫ్యాన్లు, కూలర్లు లేదా ఎయిర్ కండిషనర్లను వినియోగిస్తున్నారు. వీటిలో ఏసీ నుంచి వచ్చే గాలి అత్యంత చల్లగా ఉంటుంది. కానీ, సుదీర్ఘ కాలం ఏసీ చల్లదనంతో కళ్లకు ముప్పు తప్పదంటున్నారు నిపుణులు. దీని వల్ల 'డ్రై ఐ సింగ్రోమ్' కేసులు పెరుగుతున్నాయని ఓ అధ్యయనంలో తేలింది. ఎందుకంటే, ఏసీ చల్లదనానికి ఎక్స్‌పోజర్, గాలి నుంచి తేమను లాక్కుంటుందని, ఫలితంగా కళ్లను పొడిబారుస్తుందని చెబుతున్నారు. దీంతో పాటు రోజుకు 6 నుంచి 7 గంటల పాటు స్క్రీన్ చూడటం వల్ల ఈ సమస్య పెరుగుతుందని వివరించారు. ఈ క్రమంలో డ్రై ఐ సింగ్రోమ్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనో ఇప్పుడు తెలుసుకుందాం!

మంట, దురద, ఎర్రగా మారడం, చూపు మందగించడం, కళ్ల నుంచి నీళ్లు కారడం, పుసులు రావడం, వెలుగును తట్టుకోలేకపోడవం లాంటివి డ్రై ఐ సింగ్రోమ్ వల్ల కనిపించే లక్షణాలని నిపుణులు చెబుతున్నారు. ఏసీల చల్లదనం అనేది గాలి నుంచి తేమను తొలగిస్తుందని, దీనివల్ల అక్కడి వాతావరణం పొడిబారుతుందంటున్నారు. ఇది కళ్లలో సహజంగా ఉండే తడిని తగ్గిస్తుందని పేర్కొన్నారు. అలాగే, సరిగా ఆహారం తీసుకోకపోవడం, డీహైడ్రేషన్, కాలుష్యం, సరిగా నిద్ర లేకపోవడం వంటివీ ఈ రుగ్మతను పెంచుతాయని తెలిపారు. ఏసీ వల్ల కంటి దురద కళ్లు పొడిబారడం, ఎరుపు కూడా ఉంటాయని అధ్యయనంలో పేర్కొంది.రోజువారీ వాకింగ్‌లో ఈ "షార్ట్ కట్స్" పాటించండి - తక్కువ టైంలో ఎక్కువ బెనిఫిట్స్!చర్మం పొడిబారడం : ఏసీ వల్ల వాతావరణంలో తేమ తగ్గిపోవడం వల్ల చర్మం, కళ్లు పొడిగా మారతాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా జరిగితే, చర్మం బాగా దెబ్బతింటుందని పేర్కొన్నారు.నిర్జలీకరణం : ఏసీ చల్లని గాలి కారణంగా శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల దాని వాడకాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు.%శ్వాస సమస్యలు : ఎక్కువసేపు ఏసీలో ఉండటం వల్ల దుమ్ము, ఫంగస్ లేదా ఏసీ ఫిల్టర్ల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల అలెర్జీలు లేదా ఆస్తమా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.రోగనిరోధక శక్తి బలహీనం : మనం అకస్మాత్తుగా ఏసీ గాలి నుంచి బయటి వేడిలోకి వచ్చినప్పుడు ఉష్ణోగ్రతలో మార్పు వస్తుందని, దీనివల్ల రోగనిరోధక శక్తి బలహీనపడుతుందంటున్నారు నిపుణులు. దీని ఫలితంగా జలుబు లేదా ఫ్లూ వస్తుందని పేర్కొన్నారు.కీళ్లు, కండరాలలో దృఢత్వం : ఏసీ చలిలో ఎక్కువసేపు ఉండటం వల్ల ఆర్థరైటిస్ తీవ్రమవుతుందని పేర్కొన్నారు. కీళ్లు, కండరాలలో దృఢత్వం తగ్గిపోతుందని



తెలిపారు.బద్ధకం-అలసట : నిరంతరం ఏసీ లోని చల్లని గాలికి గురికావడం వల్ల మీ శరీరం బద్ధకంగా ఉంటుందని, దీంతో చురుగ్గా ఉండలేరని వివరించారు. ఇది శరీర శక్తిని ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.తలనొప్పి, సైనస్ : ఏసీ నుంచి వచ్చే చల్లని, పొడి గాలి సైనస్ రద్దీని కలిగిస్తుందంటున్నారు. ఈ సమస్య తలనొప్పి లేదా మైగ్రేన్‌లకు దారితీస్తుందని తెలిపారు.వెంటిలేషన్ లేకపోవడం : మూసివేసిన ఏసీ గదులలో నివసించడం వల్ల స్వచ్ఛమైన గాలి, ఆక్సిజన్ తీసుకోవడం పరిమితం అవుతుందని, దీనివల్ల ఊపిరాడకపోవడం, అలసటగా అనిపిస్తుందని వివరించారు.%జాగ్రత్తలు : ఏసీ ఉష్ణోగ్రతను అత్యంత తక్కువ స్థాయిలో ఉంచకూడదని, దీని నుంచి వచ్చే గాలి నేరుగా శరీరానికి తాకేలా ఉండకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో గదిలో తేమ ఉండేలా పరిరక్షించే యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా, ఎల్లప్పుడూ శరీరం హైడ్రేటెడ్‌గా, స్క్రీన్‌ను ఉపయోగించేటప్పుడు కళ్లను ఆర్పుతూ ఉండాలని, పొడి వాతావరణంలో రక్షణ కళ్లద్దాలను వినియోగించాలని అధ్యయనంలో పేర్కొంది. అంతేకాకుండా, కళ్లను తడిగా ఉంచుకోవడానికి అవసరమైన మందులను వైద్యుల సూచనల మేరకు వాడాలని పేర్కొన్నారు.నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం : డ్రై ఐ సింగ్రోమ్‌ను నిర్లక్ష్యం చేస్తే, అది కార్నియాను దెబ్బతీయవచ్చని, దీంతో కంటి చూపు పోవచ్చని హెచ్చరిస్తున్నారు. డయాబెటిస్, థైరాయిడ్, దీర్ఘకాలిక వ్యాధులున్న వారిలో ఈ సింగ్రోమ్ మరింత ప్రమాదకరమంటున్నారు.



## కురుపాం ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఇవ్వాలి: షర్మిల

**గిరిజన విద్యార్థినుల మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న షర్మిల**

**ఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరపాలని డిమాండ్**

**సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయని విమర్శ**



కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆరోపించారు. మరణించిన విద్యార్థినుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని, ఈ ఘటనకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.
పాలన వైఫల్యం కారణంగానే ముక్కుపచ్చలారని చిన్నారులను కోల్పోవాల్సి వచ్చిందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ఘటనలో మరో 128 మంది గిరిజన విద్యార్థులు ఆసుపత్రుల పాలు కావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా యంత్రాంగాన్ని వెంటనే అప్రమత్తం చేయాలని సూచించారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని కోరారు.గిరిజన బిడ్డల సంక్షేమంపై కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ లేదని షర్మిల ఆరోపించారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు గుక్కెడు మంచి నీళ్లు, బుక్కెడు అన్నం కూడా సరిగా పెట్టడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని గురుకులాలు, వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారాయని, వాటి పేరు చెబితేనే పిల్లలు వణికిపోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. గిరిజన బిడ్డలపై ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపని ఆమె ప్రశ్నించారు. ఈ ఘటనలో ప్రభుత్వ తప్పిదాన్ని రోగాలపై నెట్టి తప్పించుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## పోలవరం నిర్వాసితులకు పునరావాసంపై మంత్రి నిమ్మల కీలక ప్రకటన

**ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రితో ఏపీ మంత్రి నిమ్మల భేటీ**

**2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి**

**2027 మార్చి కల్లా నిర్వాసితుల పునరావాసం పూర్తి చేస్తామని హామీ**



ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి, ప్రధానమంత్రి చేతుల మీదుగా జాతికి అంకితం చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన అనంతరం ఆయన ఈ విషయాలు వెల్లడించారు.
కేంద్ర మంత్రి పాటిల్‌తో జరిగిన సమావేశంలో పోలవరం పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న డిజైన్ల అనుమతులపై చర్చించినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారని, ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చే ప్రతి పైసాను సద్వినియోగం చేస్తున్నామని వివరించినట్లు చెప్పారు. ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు రావాలని కోరగా, బీహార్ ఎన్నికల తర్వాత వస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన నిర్వాసితుల పునరావాసంపై కూడా ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని మంత్రి నిమ్మల వివరించారు. 2026 మే నెలాఖరు నాటికి రూ.900 కోట్ల వ్యయంతో 28,946 మందికి పునరావాసం కల్పిస్తామని, 2027 మార్చి నాటికి పునరావాస ప్రక్రియను పూర్తిగా ముగిస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పోలవరం ప్రాజెక్టు అనిశ్చితిలో పడిందని నిమ్మల రామానాయుడు విమర్శించారు. "రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేయడం, కేంద్రం హెచ్చరికలను పెడచెవిన పెట్టడం వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నది. దీనివల్ల ఇప్పుడు కొత్తగా రూ.900 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని ఆయన ఆరోపించారు. గత ఐదేళ్లలో 17 నెలల పాటు పనులు పూర్తిగా నిలిచిపోయాయని, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనుల్లో వేగం పెరిగిందని పేర్కొన్నారు. పోలవరం పూర్తయితే 7.2 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందడంతో పాటు, 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మంత్రి గుర్తుచేశారు

## నేను ఓడిపోయినప్పుడు ఆయన నాకు అండగా నిలబడ్డారు: పవన్ కల్యాణ్

రాజకీయాల్లోకి వచ్చి తొలి ప్రయత్నంలో ఓడిపోయినప్పుడు, 'బలంగా ఉండు, మంచి రోజులు వస్తాయి' అని తన భుజం తట్టి ధైర్యం చెప్పిన వ్యక్తి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల గౌడ అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణిలో జరిగిన జస్టిస్ వి. గోపాల గౌడ అమృత మహోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగించారు. జస్టిస్ గోపాల గౌడ కేవలం మాజీ న్యాయమూర్తి మాత్రమే కాదని, పాలకుల తప్పులను, రాజ్యాంగ ఉల్లంఘనలను నిర్భయంగా ప్రశ్నించే ఒక నిత్య పోరాట యోధుడని ఆయన కొనియాడారు.జనసేన పార్టీ సిద్ధాంతాలను, విలువలను జస్టిస్ గోపాల గౌడ ఎంతగానో గౌరవిస్తారని పవన్ తెలిపారు. గతంలో భూసేకరణ చట్టం, నల్లమల యురేనియం తవ్వకాలు వంటి అంశాలపై జనసేన చేసిన పోరాటాల్లో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తే తమ పోరాటానికి బలమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల ఆలోచనపై కూడా ఆయన న్యాయపరమైన అంశాలను నిక్కచ్చిగా వివరించారని చెప్పారు.కార్మికుడికి ఉద్యోగం అంటే కేవలం జీతం కాదని, అది అతని గౌరవం, భద్రత అని చాటిచెప్పిన మహనీయుడు జస్టిస్ గోపాల గౌడ అని పవన్ ప్రశంసించారు. అక్రమంగా తొలగించిన కార్మికుడికి పరిహారం కాకుండా, తిరిగి ఉద్యోగం కల్పించాలని హైకోర్టు తీర్పును తోసిపుచ్చుతూ ఆయన ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# స్వచ్ఛాంధ్ర లేకుండా స్వర్ణాంధ్ర లేదు: సీఎం చంద్రబాబు

**పారిశుద్ధ్య కార్మికులే అసలైన వీరులన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**రాష్ట్రంలో చెత్త పన్నును రద్దు చేశామని స్పష్టం చేసిన సీఎం**

**వచ్చే జనవరి 1 నాటికి ఏపీని జీరో వేస్ట్ రాష్ట్రంగా మార్చడమే లక్ష్యం**

**గత ప్రభుత్వం 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మిగిల్చిపోయిందని విమర్శ**

**తిరుమల పవిత్రతను కూడా గత పాలకులు దెబ్బతీశారని ఆరోపణ**



దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదులను ఏరివేసే సైనికులకు, సమాజంలో అపరిశుభ్రతను తరిమికొట్టే పారిశుద్ధ్య కార్మికులకు తేడా లేదని, వారిద్దరూ అసలైన వీరులని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. మన ఇల్లు, మన వీధులను నిత్యం శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న స్వచ్ఛ సేవకులకు ఆయన వందనం సమర్పించారు. విజయవాడలో జరిగిన స్వచ్ఛత అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, 'జై స్వచ్ఛ సేవక్' అంటూ నినాదాలు చేస్తూ సభికులతోనూ జై కొట్టించారు. పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి పనిచేస్తున్నారని, వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.
గత ప్రభుత్వంపై ఈ సందర్భంగా చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. స్వచ్ఛ భారత్ కోసం కేంద్రం భారీగా నిధులు కేటాయించినా, గత పాలకులు వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా మిగిల్చి వెళ్లారని, పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను కూడా అపరిశుభ్రంగా మార్చారని విమర్శించారు. "గత ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను వేసింది, కానీ చెత్తను మాత్రం వదిలేసింది. మేము అధికారంలోకి రాగానే చెత్త పన్నును రద్దు చేశాం, ఇప్పుడు రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను కూడా తొలగిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. వేస్ట్ తొలగింపులో కీలక పాత్ర పోషించిన మంత్రి నారాయణను, మున్సిపల్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్రాన్ని పరిశుభ్రతలో అగ్రగామిగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 'జీరో వేస్ట్' (శూన్య వ్యర్థ) రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా త్వరలోనే 100 'స్వచ్ఛ రథాలను' అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రతి కార్యాలయం, ప్రతి రహదారి పరిశుభ్రంగా కనిపించాలని, స్వచ్ఛమైన, పచ్చనైన, ఆరోగ్యకరమైన రాష్ట్ర నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. 'స్వచ్ఛాంధ్ర ప్రదేశ్' సాధించకుండా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' సాధ్యం కాదని ఆయన తేల్చిచెప్పారు.గతంలో ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో సింగపూర్ మోడల్‌ను అధ్యయనం చేసి రాత్రిపూట క్లీనింగ్ విధానాన్ని అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంచేందుకు 'గ్రీన్ పాస్‌పోర్టు' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 'వాడి పడేయడం' (యూజ్ అండ్ త్రో) విధానానికి స్వస్తి పలికి, 'వాడకం - పునరుద్ధరణ - పునర్వినియోగం' (యూజ్ - రికవర్ - రీయూజ్) విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని వివరించారు. ఈ విధానాలతోనే సుస్థిరమైన స్వచ్ఛ సమాజం సాధ్యమవుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.జై స్వచ్ఛ సేవక్ ప్రతి ఒక్కరి నినాదం కావాలని, స్వచ్ఛత పరిశుభ్రత పాటించే పారిశుద్ధ్య కార్మికులు నిజమైన దేశ భక్తులు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. ఆపరేషన్ సింధూర్‌లో సైనికులు చేసిన వీరోచిత పోరాటానికి సమానంగా అపరిశుభ్రతను పారిశుద్ధ్య కార్మికులు పారదోలారని చెప్పారు. రాష్ట్రంలో స్వచ్ఛ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు వచ్చేందుకు అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భావితరాలకు పరిశుభ్రత లెగసీ అందజేయాలన్నారు.గత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని విమర్శించారు. చెత్త పన్ను వేసి 85 లక్షల మెట్రిక్ టన్నుల మేర చెత్తను గత ప్రభుత్వం వదిలేసిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలను కూడా అపరిశుభ్రంగా మార్చారని ధ్వజమెత్తారు. తాము చెత్త పన్నును రద్దు చేసి, చెత్తనూ తొలగించామన్నారు. లెగసీ వేస్ట్ తొలగించిన మంత్రి నారాయణకు, మున్సిపల్ సిబ్బందికీ అభినందనలు తెలిపారు. జనవరి1 నాటికి ఏపీని జీరో వేస్ట్ రాష్ట్రంగా చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. త్వరలో 100 స్వచ్ఛ రథాలను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. పరిసరాలను శుభ్రంగా ఉంచేవాళ్లను గౌరవించుకోవాలని తెలిపారు.ప్రతి కార్యాలయంలో, రోడ్ల మీద ఇలా అన్ని చోట్లా పరిశుభ్రతే కనిపించాలని, స్వచ్ఛమైన, పచ్చనైనా, ఆరోగ్యకరమైన రాష్ట్రం కోసం పని చేద్దామని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలోని వివిధ నగరాలు జాతీయ స్థాయిలో అవార్డులు దక్కించుకున్నాయని గుర్తుచేశారు. స్వచ్ఛాంధ్ర సాధ్యం కాకుండా స్వర్ణాంధ్ర సాధ్యం కాదని చెప్పారు. సింగపూర్ దేశంలో స్వచ్ఛతపై అధ్యయనం చేసి ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో అమలు చేశామని గుర్తుచేశారు. రాత్రిపూట క్లీనింగ్ విధానం కూడా అమలు చేశామన్నారు. గ్రీన్ పాస్ పోర్టు ద్వారా విద్యార్థులలో చెట్లు పెంచే అలవాటును పెంచుతున్నట్లు వివరించారు. యూజ్ అండ్ త్రో పాలసీ కాదు- యూజ్-రికవర్-రీ యూజ్ పాలసీ అమలు చేస్తున్నామన్నారు.స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు అన్ని వర్గాల భాగస్వామ్యం ఉండాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం సీఎం స్వచ్ఛందంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం లో రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న 85 లక్షల టన్నుల చెత్తను ఏడాదిలో తొలగించాలని సీఎం తనను ఆదేశించారని, మున్సిపల్ శాఖ చెప్పిన దానికంటే 15 రోజుల ముందే చెత్త తొలగించామని వెల్లడించారు. భూమిలో ఉన్న మరో 25 లక్షల లెగసీ వేస్ట్‌ను డిసెంబర్ నెలాఖరుకు పూర్తిగా తొలగించి ఎక్కడా చెత్త లేకుండా చేస్తామని చెప్పారు.గత ప్రభుత్వం చెత్త పన్ను వేసి చెత్తను మాత్రం వదిలేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు మున్సిపల్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. కేంద్ర పథకాల ద్వారా వచ్చిన నిధులను కూడా గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ ద్వారా రూ. 3187 కోట్లు కేటాయించి మొదటి విడత నిధులు ఇచ్చినప్పటికీ రాష్ట్ర వాటా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. అమృత్ 2 పథకం కింద రూ. 9514 కోట్లు, ఏఐఐబీ ద్వారా 2019లో రూ. 5350 కోట్లతో ప్రాజెక్ట్‌లు వచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధన కోసం ముఖ్యమంత్రి దిశానిర్దేశం ప్రకారం మున్సిపల్ శాఖ పనిచేస్తుందని చెప్పారు.విశాఖ ఉక్కు కర్మాగారం పటిష్టతకు, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏడాది కాలంలో కేంద్ర సాయం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్లాంట్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి వచ్చిందని ఇది ఆహ్వానించదగిన పరిణామంగా ముఖ్యమంత్రి తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్లాంట్ సామర్థ్యంలో 25 శాతం మాత్రమే ఉత్పత్తి జరగ్గా, ఈ సెప్టెంబర్‌లో అది 79 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ని నష్టాల నుంచి బయటపడేయడానికి, బలోపేతం చేయడానికి యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాల్సి ఉందని వివరించారు.గత సంవత్సర కాలంలో తీసుకున్న చర్యలు, సమిష్టి నిర్ణయాలు, సమన్వయం కారణంగా ప్లాంట్ మంచి ఫలితాలు సాధిస్తోందని సీఎం తెలిపారు. కర్మాగారాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణను రూపొందిస్తాయన్నారు. ప్లాంటు నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేయడంతో పాటు గరిష్ట ఉత్పత్తి స్థాయికి తీసుకెళ్లే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.
గణనీయంగా పెరిగిన ఉత్పత్తి సామర్థ్యం : కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి ఆర్థిక సాయం తెచ్చామన్నారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో నాడు కేంద్రం ప్లాంట్ పరిరక్షణ కోసం రూ. 11వేల 440 కోట్ల సాయం అందించిందని గుర్తు చేశారు. మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో ఆ నిధుల్ని వినియోగించి ప్లాంట్‌ను గాడిన పెట్టే పనులు చేపట్టామని అధికారులు వివరించారు. ఏడాది కాలంలో అటు కేంద్ర సాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో అందిస్తున్న సహకారంతో ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగిందని తెలిపారు.మూడవ త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతం ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ప్లాంట్ పనితీరు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేస్తామని సీఎం స్టీల్ ప్లాంట్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతినెలా సీఎస్ స్థాయిలో ప్లాంట్‌పై రివ్యూ చేయాలని అధికారులకు సూచించారు.

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి - ముంబయి పారిశ్రామికవేత్తలతో లోకేశ్ భేటీ

విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ ముంబయిలో పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఏపీలో కోల్డ్ స్టోరేజి, ఎగుమతి మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ట్రాఫిగురా సంస్థను ఆహ్వానించారు. ఏపీఐఐసీతో కలిసి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించాలని ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ప్రతినిధులను కోరారు. ఏపీలో టాటా గ్రూప్ మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని ఆ సంస్థ ఛైర్మన్ చంద్రశేఖరన్‌కు విజ్ఞప్తి చేశారు. విశాఖలో లగ్జరీ టౌన్ షిప్ నిర్మాణం చేపట్టాలని రుస్తోంజీ గ్రూప్ ఛైర్మన్ బొమన్ ఇరానీకు ప్రతిపాదించారు. రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని హెచ్‌పీ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ) ఇప్సితా దాస్ గుప్తాను ఆహ్వానించారు.రుస్తోంజీ గ్రూప్ ఛైర్మన్ బొమన్ ఇరానీతో నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంలో లగ్జరీ టౌన్ షిప్ నిర్మాణాన్ని చేపట్టాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రుస్తోంజీ గ్రూప్ దేశవ్యాప్తంగా 25 మిలియన్ చదరపు అడుగులకు పైగా విస్తీర్ణం గల లగ్జరీ ఫ్లాట్లను అభివృద్ధి చేసింది. మరో 43 మిలియన్ చదరపు అడుగులకు పైగా ప్రాజెక్టులు పైప్ లైన్ లో ఉన్నాయి. గేటెడ్ కమ్యూనిటీలు, టౌన్‌షిప్‌ల నిర్మాణంలో రుస్తోంజీ సంస్థ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది.%బాశీనివంష్ర వీవ్ ుజూ జష్ఖుఱతీఝఱఅ%: టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో టాటా గ్రూప్ మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని లోకేశ్ చంద్రశేఖరన్‌ను కోరారు. విశాఖపట్నంలో ఈ నెల 14న నిర్వహించనున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. టాటా పవర్ రెన్యూవబుల్స్ (%ువ్ఖు ూశీషవతీ =వఅవషుఎశ్రీవం%) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.
రాష్ట్ర ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధి చేసే ప్రక్రియలో ప్రభుత్వంతో కలిసి పని చేయాలని ప్రతిపాదించారు. ఏపీలో సెల్, మాడ్యూల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎల్క్సి (%ువ్ఖు జశ్రీఞఱంఱ%) ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, తూర్పుతీరంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఏపీలో సాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికిల్స్ (%ూణఎం%), అటానమస్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీస్, యూఏవీ, జెన్ ఏఐ ఆధారిత మొబిలిటీ లేదా మెడ్‌టెక్ ఇన్నోవేషన్‌ల వంటి రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ప్రోత్సాహకాలిస్తుందని హామీ: టాటా ఆటోకాంప్ ఆధ్వర్యంలో శ్రీసిటీలో ఎలక్ట్రిక్ వాహన భాగాలు, అధునాతన కంపోజిట్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించాలని కోరారు. ఇందుకు అవసరమైన భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. పెట్టుబడి పరిమాణాన్ని ఆధారంగా తీసుకుని ఈవీ, ఎలక్ట్రానిక్ భాగాల తయారీ విధానంలో ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సంబంధించిన ఉత్పత్తి యూనిట్‌ను స్థాపించేందుకు అవకాశాలను అన్వేషించాలని ప్రతిపాదించారు.
రక్షణ, భద్రతా వ్యవస్థల రంగాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటులో ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని కోరారు. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఏపీలో ఓఎస్ఏటీ సదుపాయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్ టి టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు.ఈఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధులతో భేటీ: గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్లాట్ ఫాం ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్టిమెంట్స్ హెడ్ సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ముంబయిలో భేటీ అయ్యారు. విజనరీ సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఇటీవల ఏపీ ప్రభుత్వం ఆమోదించిన ప్లగ్%డ%ప్లే ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ 4.0 పెట్టుబడులకు అనుకూలంగా ఉందని లోకేశ్ స్పష్టం చేశారు.
పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌పై విజ్ఞప్తి: విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి మార్గాల్లో 1,000 ఎకరాలకు పైగా మెగా ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఏపీఐఐసీతో కలిసి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఏపీలో పోర్టుల సమీపంలో 3-5 పెద్ద లాజిస్టిక్స్ పార్కులను అభివృద్ధి చేయబోతున్నామని ఈ సందర్భంగా లోకేశ్ వెల్లడించారు. విశాఖపట్నం పోర్టు, కాకినాడ పోర్టు వద్ద మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు ఏర్పాటు చేయలని కోరారు. దేశంలో 70 శాతం రొయ్యలను ఉత్పత్తి చేస్తున్న ఏపీలో కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాలని విన్నవించారు.ఏపీలో సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఈఎస్ఆర్ ప్రతినిధులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఆర్ గ్రూప్ ఆసియా-పసిఫిక్‌లో %వి%154 బిలియన్ ఆస్తులు, భారత్‌లో %వి%1.7 బిలియన్ ఆస్తులతో 2.8 మిలియన్ చదరపు మీటర్ల గ్రాస్ ఫ్లోర్ ఏరియా కలిగి ఉంది. రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, డేటా సెంటర్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ, ఇండస్ట్రియల్ పార్కులపై ఈఎస్ఆర్ గ్రూప్ దృష్టి సారిస్తోంది.

## బిహార్‌లో 19% ముస్లింలు ఉన్నారు- అయినా వారికి నాయకుడు లేడు: అసదుద్దీన్ ఒవైసీ



బిహార్‌లో 19 శాతం ముస్లింలు ఉన్నప్పటికీ, వారికి సరైన నాయకుడు లేడని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనారిటీ ఓటర్లను ఉద్దేశించి అసదుద్దీన్ ఒవైసీ కీలక కామెంట్స్ చేశారు."యాదవ్, పాసవాన్, ఠాకూర్- ఇలా బిహార్‌లోని ప్రతి సమాజానికి దాని సొంత నాయకుడు ఉన్నాడు. కానీ బిహార్‌లోని 19 శాతం ముస్లింలకు నాయకుడు లేడు."అసదుద్దీన్ ఒవైసీ బిహార్ ముస్లింలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో ముస్లిం జనాభాను పరిగణనలోకి తీసుకుంటే, లోక్‌సభలో కనీసం 50 నుంచి 55 మంది ముస్లిం ఎంపీలు ఉండాలి. ఇలా 50 కంటే ఎక్కువ మంది ముస్లిం ఎంపీలు లోక్‌సభలో ఉంటే, ప్రధాని మోదీ వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చేవారా? అని ఆయన ప్రశ్నించారు. 2022 బిహార్ కులగణన ప్రకారం, బిహార్‌లో మొత్తం 13 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. వారిలో ముస్లింలు 17.7 శాతం. అయితే 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒవైసీకి చెందిన ఏఐఎంఐఎం అద్భుత విజయాన్ని సాధించింది. రాజకీయంగా అత్యంత సున్నితమైన సీమాంచల్‌లో ఆ పార్టీ 5 సీట్లు గెలుచుకుంది. అయితే ఐదుగురు ఎంఐఎం ఎమ్మెల్యేల్లో నలుగురు తరువాత కాలంలో ఆర్‌జేడీ పార్టీలో చేరిపోయారు.అసదుద్దీన్ ఒవైసీ గత నెలలో తమ పార్టీ ప్రచారం కోసం బిహార్ వెళ్లారు. అంతేకాదు కాంగ్రెస్, ఆర్‌జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమిలో చేరడానికి కూడా తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అయితే అందుకు ఆ రెండు పార్టీలు సుముఖత వ్యక్తం చేయకపోవడం గమనార్హం.బిహార్‌లో ప్రధాన ప్రతిపక్షంగా ఆర్‌జేడీ ఉంది. ఈ పార్టీకి దశాబ్దాలుగా బిహార్ ముస్లింలు మద్దతుగా ఉన్నారు. ఒకవేళ ఒవైసీని తమ కూటమిలో చేర్చుకుంటే, ఆర్‌జేడీ ముస్లింల మద్దతును క్రమంగా కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఒవైసీని మహాఘట్బంధన్‌లో చేర్చుకోవడానికి ఆర్‌జేడీ ఇష్టపడడం లేదు. ఈ నేపథ్యంలో ఒవైసీ బిహార్ ర్యాలీ సందర్భంగా తేజస్వి యాదవ్‌పై విమర్శలు గుప్పించారు. తేజస్వి తమ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేను కొనుగోలు చేశారని ఆరోపించారు."మా సంస్కృతి ప్రకారం, తండ్రి జీవించి ఉంటే, కొడుకు కంటే ముందు ఆయనతో సంప్రదిస్తాం. అందుకే మేము ముందుగా ఆర్‌జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాశాం. కూటమితో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పాం. తరువాత తేజస్వి యాదవ్‌కు కూడా లేఖ రాశాం. అందులో, మేము ఇంతకు ముందు బిహార్‌లో 5 సీట్లు గెలుచుకున్నాం కనుక మాకు ఈసారి 6 సీట్లు ఇవ్వమని అడిగాం. మహాఘట్బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, ఏఐఎంఐఎం ఎలాంటి మంత్రి పదవులు కోరదని మేము స్పష్టం చేశాం. కేవలం సీమాంచల్ అభివృద్ధి మండలి ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వక హామీ అడిగాం. కానీ వారు స్పందించకపోతే, మనం ఏం చేయగలం. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఆర్‌జేడీ మనతో మాట్లాడడానికి, కలవడానికి సిద్ధంగా లేదు. దీనిని బట్టి మోదీ-నితీశ్ కుమార్‌లు మళ్లీ అధికారంలోకి రావడానికి ఎవరు సహకరిస్తున్నారో బిహార్ ప్రజలకు గుర్తించాలి. తేజస్వి కూడా తన రాజకీయ అపరిపక్వతను గుర్తించాలి" అని ఒవైసీ అన్నారు.

## కటక్‌లో మళ్లీ హింస- 25మందికి గాయాలు- ఇంటర్నెట్ సేవలు బంద్-36 గంటల కర్ఫ్యూ



ఇటీవల దుర్గా మాత నిమజ్జన సందర్భంగా రెండు వర్గాలు మధ్య ఘర్షణలు జరిగిన తర్వాత ఒడిశాలోని కటక్‌లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఆదివారం బైక్ ర్యాలీకి అనుమతి నిరాకరించడంతో పోలీసులు, ఓ సంస్థ సభ్యులు మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలో 25మంది గాయపడ్డారు. వారిలో ఎనిమిది మంది పోలీసులు ఉన్నారు. దీంతో ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, 36 గంటలపాటు కర్ఫ్యూ విధించిందితెల్లవారుజామున కటక్‌లోని దుర్గా బజార్ ప్రాంతంలో నిమజ్జన ఊరేగింపు సమయంలో మొదటిసారిగా హింస చెలరేగింది. అర్ధరాత్రి వేళ పెద్ద శబ్దంతో పాటలు పెట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఊరేగింపులో పాల్గొన్న వారు ప్రతిఘటించడంతో హింస చెలరేగింది. ఈ గందరగోళంలో కటక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖిలారి రిషికేశ్ సహా పలువురు గాయపడ్డారు. ఆ తర్వాత పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కటక్ నగరంలో ఆంక్షలు విధించారు. ఆ తర్వాత హిందూ పరిషత్ సంస్థ ఆదివారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించడంతో మళ్లీ ఉద్రికత్త పరిస్థితులు తలెత్తాయి.

బైక్ ర్యాలీకి అనుమతి నిరాకరిచడంతో ఈ ఘర్షణలు తలెత్తినట్లు కటక్ పోలీస్ కమిషనర్ సురేశ్ దేవదత్త సింగ్ తెలిపారు. 'ఆదివారం కటక్‌లో బైక్ ర్యాలీకి హిందూ పరిషత్ సంస్థ అనుమతి కోరింది. కానీ మతపరమైన ఉద్రికత్తలు తలెత్తే ప్రమాదం కారణంగా అనుమతి ఇవ్వలేదు. అయినా ఆ సంస్థ ర్యాలీకి రావడం వల్ల భద్రతా సిబ్బంది వారికి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే ఆ సంస్థ సభ్యులు ఘర్షణలకు దిగారు. పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. అంతేకాకుండా పలు వాహనాలకు నిప్పంటించారు. దీంతో పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించి వారిని చెదరగొట్టారు. ఈ దాడిలో ఎనిమిది మంది పోలీసులతో సహా 25 మంది గాయపడ్డారు. శనివారం దుర్గామాత నిమజ్జన సమయంలో జరిగిన రాళ్ల దాడిలో ఎవరూ మరణించలేదు. నలుగురు గాయపడగా, ముగ్గురిని అదే రోజు డిశ్చార్జ్ చేశారు. ఒకరు మాత్రమే ఇంకా చికిత్స పొందుతున్నారు. ప్రాణాలు కోల్పోయారు అనేవి తప్పుడు వార్తలే. వాటిని వ్యాప్తి చేసే వారిపై చర్య తీసుకుంటాం' అని సురేశ్ దేవదత్త సింగ్ పేర్కొన్నారు.

ఈ ఘర్షణలు కారణంగా 13 ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 'ఆదివారం సాయంత్రం ఘర్షలు జరగడం వల్ల ఇంటర్నెట్ సేవలను నిలిపివేశాం. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉంది. ఆదివారం సాయంత్రం సమయంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కూడా గాయపడ్డారు. అందుకే నగరంలో 24 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశాం. తక్షణమే కర్ఫ్యూ అమలు చేశాం. అవసరమైతే మరో 24 గంటలు పొడిగిస్తాం. ఇప్పటికే పది కంపెనీల పోలీసు బలగాలు మెహరించాం. అదనంగా సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ నుంచి మూడు ప్లాటూన్లు కూడా వచ్చాయి' అని తెలిపారు.ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, మాజీ సీఎం, బిజేడీ అధినేత నవీన్ పట్నాయక్ విచారం వ్యక్తం చేశారు. కటక్ నగరపు శతాబ్దాల నాటి సంస్కృతిని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'కటక్ వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన నగరం. ఇది ఐక్యతకు, మత సామరస్యానికి ప్రసిద్ధి. కొందరి చర్యల కారణంగా ఇటీవల శాంతికి భంగం కలిగింది. పరిస్థితిని ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం ' అని సీఎం ఓ ప్రకటనలో తెలిపారు

# బిహార్ పోల్స్: ఎన్‌డీఏ ఇండీ కూటమిలో గెలుపెవరిది?

బిహార్ శాసనసభ ఎన్నికల నగారా మోగింది. పోటీ ప్రధానంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ, ప్రతిపక్ష ఇండీ కూటమి మధ్యే ఉండనుంది. ఈ రెండు కూటముల బలాబలాలేంటి? విజయావకాశాలు ఎంత? పార్టీలకు ఎదురవుతున్న సవాళ్లేంటి తదితర అంశాలను ఈ కథనంలో చూద్దాం.తేజస్వీ యాదవ్ నేతృత్వంలోని ఆర్‌జేడీకి యాదవ్‌లు, ముస్లీంలు బలమైన, నమ్మకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. బిహార్‌లోని మొత్తం ఓట్లలో యాదవులు, ముస్లిం వాటా దాదాపు 30 శాతంగా ఉంది. ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ ప్రసాద్ ఈసారి పోటీ చేయకపోతుండటంతో పార్టీ తేజస్విని నాయకుడిగా ప్రకటించింది. ఆయనకు వివాదరహితుడిగా పేరు ఉండటం ఎన్నికల్లో కలిసొచ్చే అంశం. నీతీశ్ కుమార్ యాదవ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో తేజస్వికి ఉప ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. ఆ సమయంలో ఆయన యువతలో మంచి గుర్తింపు సాధించారు. బీజేపీ ఓట్లను దొంగతనం చేసి ఎన్నికల్లో గెలుస్తూ వస్తోందని రాహుల్‌గాంధీ చేసిన ప్రచారం బిహార్ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపడం ఇండీ కూటమికి ఉన్న మరో బలంగా చెబుతున్నారు.అయితే ఇండీకూటమికి బలహీనతలు కూడా చాలా ఉన్నాయి. ఆర్జేడీని ఎక్కువగా లాలూ ప్రసాద్ కుటుంబ సభ్యులే నియంత్రిస్తారు. వారిపై పలు అవినీతి కేసులు ఉన్నాయి. ఈడీ దర్యాప్తు చేస్తున్న ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం పార్టీకి మచ్చతెచ్చింది. ఇక తేజస్వి యాదవ్‌కు పార్టీ కేడర్‌లో మంచి ఆదరణ ఉన్నప్పటికీ ఆయన సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ వంటి లాలూ కుటుంబసభ్యుల నుంచి తరచూ విమర్శలు, అసంతృప్తి వ్యాఖ్యలు ఎదురవుతుంటాయి. ఫలితంగా తేజస్వి పార్టీని, కూటమి భాగస్వాములను నడపడం కంటే తన కుటుంబ వ్యవహారాలను చక్కదిద్దుకోవడంపైనే ఎక్కువ దృష్టి పెట్టవలసి వచ్చింది. ఇది పార్టీకి ఉన్న తీవ్రమైన బలహీనతగా చెప్పొచ్చు.ఆర్జేడీ అవకాశాల విషయంలో యువతరం ప్రధానపాత్ర పోషించే అవకాశం ఉంది. తేజస్వి లాంటి యువ నేత నాయకత్వంలో ఇండియా కూటమి యువతరాన్ని ఆకట్టుకోవచ్చు. ఎన్డీయేలో ప్రస్తుత సీఎం నీతీశ్ కుమార్ యాదవ్ ఈ అంశంలో వెనుకబడ్డారు. ఉద్యోగ కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిగా నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తూ తేజస్వి యువతను ఆకర్షిస్తున్నారు. వలసలు, శాంతిభద్రతల సమస్యను లేవనెత్తడానికి ఆయన ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. గతంలో నీతీశ్‌కుమార్ పార్టీతో ఆర్‌జేడీ సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కులగణన నిర్వహించి వెనుకబడిన వర్గాలకు కోటాను పెంచారు. ప్రస్తుతం నీతీశ్ కుమార్ ఎన్‌డీఏలో ఉన్నప్పటికీ, ఓబీసీ, దళితుల మద్దతుతో కోటా పెంపు తమవల్లే సాధ్యమైందని ఆర్‌జేడీ చెప్పుకునే అవకాశం ఉంది. ఎప్పటి నుంచో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడుతోందన్న పేరు ఆర్ జేడీకి ఉంది. కాంగ్రెస్, సహా వామపక్షాలు వంటి భావసారూప్యత కలిగిన పార్టీలతో



పొత్తు ఆర్జేడీకి మేలు చేయనుంది. అలాగే నీతీశ్ కుమార్ ఎన్డీయేలో ఉండటం వల్ల ముస్లిం ఓట్లన్నీ గంపగుత్తగా ఆర్జేడీ, దాని మిత్రపక్షాలకే పడే అవకాశం ఉంది. చాలా కాలం ఆర్జేడీ అధికారంలో లేకపోవడం వల్ల, పార్టీలోని ప్రధాన నాయకులను ఉత్సాహపర్చడం కష్టంగా మారే అవకాశం ఉందని, ఎన్నికల సమయం వరకు కూటమిని ఐక్యంగా ఉంచడం ఆర్జేడీకి ప్రధాన సవాల్‌గా మారుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా రాజకీయాలను కులాలు అత్యధికంగా ప్రభావితం చేసే రాష్ట్రం బిహార్. 2023 కుల గణన సర్వే ప్రకారం ఈ రాష్ట్ర జనాభా 13.07కోట్లు. అందులో అత్యధికంగా 63.13శాతం బీసీలే. అయితే బిహార్‌లో తీవ్ర వివాదం రేపుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రకారం ఓటర్ల సంఖ్య 7.24కోట్లు. ఇంకా తుది జాబితా వెలువడాల్సి ఉన్నందున కులాల వారీగా ఓటర్ల వివరాలు తెలియాల్సి ఉంది. అయితే జనాభా ప్రకారం చూసుకుంటే బీసీ ఓటర్లు అత్యధికంగా ఉండే అవకాశం ఉంది. ఓబీసీల్లో యాదవుల జనాభా అత్యధికంగా 14.27శాతం ఉంది. దళితులు 19.65శాతం ఉండగా, అగ్ర కులాలు 15.52శాతం. ముస్లింల జనాభా 17.7 శాతం. సంప్రదాయ బద్ధంగా కులాల లెక్కనే పోలింగ్ జరుగుతూ వస్తున్న బిహార్‌లో అక్టోబర్-నవంబర్‌లో జరగబోయే ఎన్నికల్లో అదే పునరావృతం అవుతుందో, లేదో చూడాలి. కనుక ఆయా కులాలు చూపించే ప్రసన్నంపైనే రాజకీయ పార్టీల భవితవ్యం తేలనుంది.

# బురఖా ధరించే ఓటర్లపై ఈసీ కీలక నిర్ణయం- 40సేవలతో కొత్త యాప్ లాంచ్




బిహార్ ఎన్నికల వేళ ఎన్నికల సంఘం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన అన్ని సేవలను ఒకే వేదికపైకి తెచ్చేలా సింగిల్ యాప్‌ను తీసుకువచ్చింది ఈసీ. వన్ స్టాప్ డిజిటల్ ప్లాట్ ఫారమ్ ఈసీఐ నెట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం వివిధ యాప్‌లు, వెబ్‌సైట్‌లో అందిస్తున్న దాదాపు 40 సేవలను ఈ యాప్ కిందకు తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఫలితంగా ఓటర్లు అనేక యాప్‌లు, వెబ్‌సైట్‌లు ఆశ్రయించాల్సిన అవసరం తప్పుతుందని తెలిపింది. ఇందులో పేర్లు తనిఖీ, డిజిటల్ ఫోటో ఓటర్ స్లిప్ డౌన్‌లోడ్, ఫిర్యాదులు, ఓటింగ్ శాతం, ఫలితాలు తెలుసుకోవచ్చని వివరించింది.

బురఖా ధరించి వచ్చే ఓటర్లపైనా ఎన్నికల సంఘం దృష్టి సారించింది. త్వరలో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బురఖా ధరించిన ఓటర్లను తనిఖీ చేసేందుకు అంగన్‌వాడీ వర్కర్లను వినియోగించనున్నట్లు వెల్లడించింది. ఓటర్లను గుర్తించి పోలింగ్ బూత్‌లోకి అనుమతించేందుకు స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, వాటిని కచ్చితంగా పాటించాలని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. బురఖా ధరించిన మహిళల ముఖాలను ఓటర్ కార్డులతో పోల్చి చూడాలని బీజేపీ ఇప్పటికే ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసింది.మరోవైపు ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద మొబైల్ డిపాజిట్ కౌంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ వినియోగం పెరిగిపోవడంతో అనేక ఇబ్బందులు తలెత్తున్నాయని, ఈ క్రమంలోనే ఓటర్లకు ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. మొబైల్ ఫోన్లను మాత్రమే పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల వరకు అనుమతి ఉంటుందని, అది కూడా ఫోన్ స్విచ్ఛాఫ్ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదని క్లారిటీ ఇచ్చారు. జ్యూట్ బ్యాగులు లాంటి ఇతర చిన్న కవర్లను కూడా ఈ డిపాజిట్ కౌంటర్ల వరకు తీసుకెళ్లవచ్చని తెలిపారు. బిహార్ నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం మాట్లాడిన కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ ఈ నిర్ణయాలు వెల్లడించారు.

పోలింగ్ స్టేషన్‌లో ఉండే సీసీటీవీ ఫుటేజీని కేవలం హైకోర్టులతో మాత్రమే పంచుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఇలాంటి ఎలక్ట్రానిక్ రికార్డులను బహిర్గతం చేయడం వల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతుందని అభిప్రాయపడింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం జరిగే వెబ్‌కాస్టింగ్ ఫుటేజీని రాజకీయ పార్టీలకు ఇవ్వబోమని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఏదైనా కచ్చితమైన పోలింగ్‌కు సంబంధించి హైకోర్టులో పిటిషన్ దాఖలైన క్రమంలోనే ఫుటేజీని ఇస్తామని చెప్పారు. ఓటు వేసిని వారి వివరాలు ఉండే ఫారమ్ 17ఏను కోర్టులతో తప్ప మరేవరితోనూ పంచుకోబోమని పేర్కొన్నారు. ఇప్పటికే ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల కలర్ ఫొటోలను ఉంచనున్నట్లు ఈసీ తెలిపింది. ఫలితంగా అభ్యర్థులను ఓటర్లు తేలికగా గుర్తు పట్టేందుకు వీలుంటుందని, ఇంకా సీరియల్ నంబర్ కూడా పెద్దగా కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించింది.అంతకుముందే బిహార్‌లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. నవంబర్ 6, నవంబర్ 11న ఓటింగ్ ప్రక్రియ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని, 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని తెలిపారు. ఓటర్లలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారు.

# బిహార్‌లో మోగిన ఎన్నికల నగారా- రెండు దశల్లో పోలింగ్- నవంబర్ 14న కౌంటింగ్

బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. వచ్చే నెల 6, 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి 17 నూతన సంస్కరణలు అమలు చేయనున్నట్లు తెలిపిన ఈసీ ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వినియోగిస్తున్నట్లు వివరించింది. 250 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అశ్వికదళాలతో గస్తీ నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వివరించారు. గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ కేటాయించామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్‌క్యాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న తొలి విడత నోటిఫికేషన్, 13న రెండో విడత నోటిఫికేషన్ వెలువడుతుందని చెప్పారు. 7 రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉపఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించింది.

"బిహార్ ఎన్నికలు రెండు విడతల్లో జరుగుతాయి. తొలి దశ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ఈ నెల 10న, రెండో దశ ఎన్నికల నోటిఫికేషన్ 13వ తేదీన రానుంది. తొలిదశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ 17 కాగా, రెండో దశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ ఈ నెల 20. నామినేషన్ల పరిశీలన 18, 21 తేదీల్లో జరుగుతాయి. నామినేషన్ల ఉపసంహరణకు తొలి విడతకు చివరి తేదీ 20 అక్టోబర్, రెండో విడతకు 23 అక్టోబర్. తొలి విడత ఎన్నికలు నవంబర్ 6న గురువారం జరగనుండగా, రెండో విడత 11 నవంబర్ మంగళవారం జరుగుతాయి. కౌంటింగ్ నవంబర్ 14న




ఉంటుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియ నవంబర్ 16 వరకు ముగుస్తుంది."

బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. అందులో ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు- 38, ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు- 2 ఉన్నాయి. బిహార్‌లో 7.42 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. పురుష ఓటర్లు 3.92 కోట్లు, మహిళా ఓటర్లు 3.50 కోట్లు ఉన్నారు. బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22లోపు ముగియనుంది. ఆ లోపే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్టు %జుజ% ఇంతకుముందు తెలిపింది. ప్రత్యేక ముమ్మర సవరణ-%హా×=%తో ఓటర్ల జాబితా 'శుద్ధీకరణ' జరిగిందని పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను సమీక్షించేందుకు ఇప్పటికే సీఈసీ బృందం రెండు రోజుల పాటు బిహార్‌లో పర్యటించింది.

ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించకపోవడంతో జేడీయూ, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కూడిన మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధం కూడా ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమల మధ్యే ప్రధానంగా పోటీ ఉండనుంది. బిహార్‌లోని అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రకటించింది.

## ఎడిటోరియల్

# జాబితాలో లోపాలకు ఇసిదే బాధ్యత

భారతీయ ప్రజాస్వామ్య మూలస్తంభమైన ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ)పై ఉంది. అయితే ఇటీవల కర్నాటకలోని అలంద్ నియోజకవర్గం, అలాగే మహారాష్ట్రలోని రాజురా అసెంబ్లీ సీటులలో వెలుగుచూసిన ఓటర్ల జాబితా అక్రమాల ఆరోపణలు ఈ సంస్థ పారదర్శకత, నిష్పాక్షికతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. 2022 డిసెంబర్‌లో అలంద్‌లో ఆన్‌లైన్ ఫారం 7 ద్వారా 6,018 ఓటర్ల తొలగింపు అభ్యర్థనలు వచ్చాయి. వీటిలో కేవలం 24 మాత్రమే నిజమైనవిగా గుర్తించబడ్డాయి. మిగిలిన 5,994 మోసపూరితమైనవిగా తేలాయి. ఇది కేవలం స్థానిక సమస్య మాత్రమే కాదు. ఒక పెద్ద పథకం ప్రకారం జరిగిన కుట్రగా కనిపిస్తున్నది. ఎందుకంటే ఇలాంటి అక్రమాలు మహారాష్ట్రలోనూ జరిగాయి. అక్కడ రాజురాలో 6,850కి పైగా బోగస్ ఓట్ల చేర్పులు జరిగాయి. ఈ ఘటనలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడానికి జరిగిన ఉద్దేశపూర్వక ప్రయత్నాలుగా (కుట్ర)గా చూడాలి. ఈ విషయంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రవర్తన, ప్రతిస్పందనలు మరింత సందేహాలను కలిగిస్తున్నాయి. పాలస్తీనా హసించేనా? ఈ అక్రమాలు మొదట అలంద్‌లో బయటపడ్డాయి, అక్కడ బూత్ లెవల్ అధికారి (బిఎల్ఒ) ఒకరు తమ సొంత కుటుంబ సభ్యుల పేర్లు తొలగింపును గమనించి అప్రమత్తమయ్యారు. ఈ అభ్యర్థనలు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మొబైల్ నంబర్లతో నమోదు చేయబడ్డాయి. , చెన్నై, మహారాష్ట్ర మొదలైనవి. అలాగే ఇవి ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్ ద్వారా జరిగినట్టు సూచనలు కనిపిస్తున్నాయి. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దీనిని ఒక పెద్ద కుట్రగా అభివర్ణించారు. కాంగ్రెస్‌కు బలమైన ప్రాంతాలలోనే ఈ తొలగింపులు ఎక్కువగా జరిగాయని ఆరోపించారు. అందుకు రాహుల్ గాంధీ చూపించిన సాక్షాలు రుజువు చేస్తున్నాయి. ఇది రాజకీయ ప్రయోజనాలకోసం ఉద్దేశపూర్వకంగా ఓటర్ల జాబితాను మార్చడానికి చేసిన ప్రయత్నమని స్పష్టమవుతుంది. మరోవైపు, రాజురా నియోజకవర్గంలో బోగస్ ఓట్ల చేర్పులు లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ లీడ్ ఉన్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయానికి దారితీసినట్టు స్పష్టంగా కనిపిస్తుంది. బిబిసి మరాఠీ ఇన్వెస్టిగేషన్ ప్రకారం, 2024 అక్టోబర్‌లో ఫిర్యాదు నమోదైనా 11 నెలల తర్వాత కూడా పోలీసులు ఎటువంటి చర్య తీసుకోలేదు. - ప్రజా సేవకుడు... పార్టీ విధేయుడు అలాగే ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తులను సంప్రదించలేదు. ఎందుకు? ఇది స్పష్టంగా వ్యవస్థాగత లోపాలను ఎత్తిచూపుతుంది. కానీ కర్నాటక సిఐడి 18 సార్లు ఐపి అడ్రస్, డెస్టినేషన్ పోర్టులు, ఒటిపి టయిల్స్ వంటి డేటాను అభ్యర్థించినా ఇవ్వలేదు. ఈ ఆరోపణల విషయంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రతిస్పందన మరింత వివాదాస్పదంగా ఉంది. ఎలాంటి విచారణ చేయకుండానే మొదటి నుండి ఈ ఆరోపణలను నిరాధారమైనవి అని కొట్టిపారేయడం ఏదో ఒక పార్టీని సమర్థించే నేతగా అతని ప్రతిస్పందన ఉందే కానీ నిష్పాక్షికంగా ఉన్నట్లు కనిపించటం లేదు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఈ డేటా లేకుండా, అక్రమాల వెనుక ఉన్న పెద్ద తలకాయలను కనుగొనడం అసాధ్యం. అందుకే రాహుల్ గాంధీ భారత ఎన్నికల సంఘం ఓట్ చోర్లను కాపాడుతున్నది అని స్పష్టంగా, బహిరంగంగా మీడియా ముందు ఆరోపించారు. ఆయన ఆరోపణ సమంజసమే అనిపిస్తుంది.

# పాలస్తీనా హసించేనా?

మొదట గాజాలో శాంతి స్థాపన, తర్వాత పాలస్తీనా దేశం ఏర్పాటు అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెప్టెంబర్ 30 నాడు 20 అంశాల ప్రణాళిక ఒకటి ప్రకటించారు. ఆ సమయంలో తన పక్కన నిల్చుని ఉన్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ, తాను దానిని ఆమోదిస్తున్నానని చెప్పారు. ఇంతవరకు అమెరికా, ఇజ్రాయెల్, హమాస్‌ల చర్చలలో మధ్యవర్తిత్వం వహిస్తున్న ఈజిప్ట్, ఖతార్, టర్కీలు ఆ పథకం తమకు సమ్మతమేనంటూ, అంగీకారం తెలపవలసిందిగా హమాస్‌ను కోరాయి. అంగీకరించేందుకు హమాస్‌కు 34 రోజుల సమయం ఇస్తున్నానని, ఒకవేళ కాదంటే ఇజ్రాయెల్, అమెరికాలు కలిసి ఆ సంస్థను సర్వనాశనం చేయగలవని ట్రంప్ హెచ్చరించారు. ఆ గడువు ఈ 4, 5 తేదీలలో (శని, ఆదివారాలు) ముగుస్తుంది. హమాస్ నాయకత్వం ఆ ప్రణాళికను పరిశీలిస్తున్నట్లు చెప్పింది. 2వ తేదీ గురువారం మధ్యాహ్నం వరకు ఇంకా ఎటువంటి స్పందన వెలువడలేదు. మరొక వైపు నెతన్యాహూ ఆ ప్రణాళికతో తమ “యుద్ధ లక్ష్యాలన్నీ నెరవేరగలవ’ని ప్రకటించటం గమనించదగ్గది. ప్రజా సేవకుడు... పార్టీ విధేయుడు మరిన్ని కనుగొనండి ఫోటోగ్రఫీ పరికరాలు వీడియో వార్తలు క్రీడా టీమ్ మర్చండైజ్ సినిమా వార్తలు వీడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ స్థానిక వార్తలు వ్యాపార వార్తలు తెలంగాణ వార్తాపత్రికలు చందా జాబ్ నోటిఫికేషన్స్ అంతర్జాతీయ వార్తలు 20 అంశాల ప్రణాళికను హమాస్ యథాతథంగా అంగీకరిస్తుందా? ఏమైన అంశాలపై వివరణలు కోరుతుందా? ఏవైనా సూచనలు చేయవచ్చునా? ఏదీ ఇతరులు చెప్పగలది కాదు. సందేహాలు మాత్రం ఉన్నాయి. ఎందుకంటే, అందులో మంచి చెడుల మాట అట్లుంచి, ఆ ప్రణాళిక అమెరికా, ఇజ్రాయెల్ మధ్యవర్తి దేశాలు, మునుముందు తాత్కాలిక గాజా పరిపాలనను నిర్వహించగలరంటున్న బ్రిటిష్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌ల మధ్య సంప్రదింపులతో మాత్రమే రూపు తీసుకున్నది తప్ప, హమాస్ అభిప్రాయాలను కోరలేదు. వాటికి అవునంటారా, కాదంటారా అనేది అట్లుంచి, కనీసం లాంఛన ప్రాయంగానైనా కోరలేదు. అంతేకాదు, వెస్ట్ బ్యాంక్ ప్రాంతాన్ని పాలిస్తున్న పాలస్తీనా అథారిటీ (పిఎ) ప్రతిపాదనలను కూడా అడగలేదు. పాలస్తీనా అథారిటీ, హమాస్‌లు ప్రత్యర్థులే కావచ్చు. కాని ఆరెండు సంస్థలూ పాలస్తీనాకు చెందినవి. పైన పేర్కొన్న తక్కిన అందరూ బయటివారు. వారంత కలిసి తమ ఆలోచనలతో ఒక పత్రాన్ని పూర్తి ఏకపక్షంగా తయారు చేసారు. కనీసం దాని గురించిన అభిప్రాయాలనైనా అడగటం లేదు. మేము చేసాము, మీరు ఒప్పుకుని తీరాలని అంటున్నారు. అందుకు కొద్ది రోజుల గడువు విధించారు. ఆలోగా అంగీకరించని పక్షంలో ఇజ్రాయెల్, అమెరికాలు కలిసి ‘సర్వనాశనం’ చేయగలమంటున్నారు. నెతన్యాహును బోనులో నిలబెట్టాలి! నిజానికి ఆ ఇరువురూ తోపై ఇంతకాలం ఆ పని చేస్తూనే వస్తున్నారు. ఆ పని క్షేత్రస్థాయిలో ఇజ్రాయిల్ చేస్తుండగా, వారికి అమెరికా ఆయుధాలను, నిధులను సమకూరుస్తున్నాది. ట్రంప్ ప్రణాళికను ఆమోదిస్తున్నట్లు నెతన్యాహూ సెప్టెంబర్ 30న ప్రకటించగా, ఆ తర్వాత రోజులలోనూ ఇజ్రాయెల్ హత్యాకాండ సాగుతూనే ఉంది. అమెరికా సరఫరాలు సాగుతూనే పోయాయి. ఆ చర్యలు ఆపాలని ట్రంప్ చెప్పలేదు. అనగా, పాలస్తీనా భూమికి సంబంధించి ఇంచుమించు 20వ శతాబ్దం ఆరంభంలో మొదలైన సామ్రాజ్యవాదుల చదరంగం 125 సంవత్సరాలు గడిచిన తర్వాత నేటికి కూడా ఏదో ఒక పద్ధతిలో కొనసాగుతూనే ఉందన్న మాట. చివరకు హమాస్ ఏమనవచ్చునో, విషయం ఏ విధంగా తేలవచ్చునో అనేది అట్లుంచి, ట్రంప్ ప్రణాళికలో కనిపించే సానుకూల అంశాలేవో, చిక్కు ప్రశ్నలేవో చూడాలి. %ూశ్రీంశీ =ఝుం% – ఆట ‘ఆపరేషన్’ కాదు %ూంజవతీఅంవఎవత్% మరిన్ని కనుగొనండి కెరీర్ గైడెన్స్ ప్రాంతీయ వార్తాపత్రికలు ఈ–పేపర్ చందా వార్తల సబ్‌స్క్రిప్షన్ అంతర్జాతీయ వార్తలు తెలంగాణ న్యూస్ సినిమా వార్తలు ఆధ్యాత్మిక పర్యటనలు ఆంధ్రప్రదేశ్ వార్తలు టెక్ ట్రెండ్స్ పైనుంచి కింద వరకు ఒక వరుసలో వెళితే కనిపించే



సానుకూల అంశాల ఈ విధంగా ఉన్నాయి. ఈ ప్రణాళికను ఉభయులూ ఆమోదిస్తే యుద్ధం వెంటనే నిలిచిపోతుంది. ఇజ్రాయెల్ సేనలు కొంత వెనుకకు తగ్గి, బందీల విడుదల కోసం వేచిచూస్తాయి. ఈ కాలంలో సైనిక చర్యలన్నీ సస్పెండ్ మాత్రం చేస్తారు. ఉభయుల దళాలు ఎక్కడివక్కడ నిలిచిపోతాయి. బందీలను ఉభయులూ విడుదల చేసిన తర్వాత గాజాలో తాత్కాలిక పరిపాలన ఏర్పడుతుంది. ఆ బోర్డుకు అధ్యక్షుడు అమెరికా అధినేత కాగా, వేర్వేరు దేశాలకు చెందిన నిపుణులు ఉంటారు. కొందరు పాలస్తీనా నిపుణులు కూడా. గాజా వదలి వెళ్లవలసిందిగా ఎవరినీ వత్తిడి చేయరు. వెళ్లగోరే వారు మాత్రం వెళ్లవచ్చు. తిరిగి రావచు. ఇజ్రాయెల్ గాజాను ఆక్రమించుకోదు. గాజా అభివృద్ధికి సంబంధించిన అన్ని నిబంధనలు ‘సంతృప్తికరంగా’ సాగే పక్షంలో, పాలస్తీనా అథారిటీ కూడా ‘సంస్కరణలకు’ గురైనట్లయితే పాలస్తీనా స్వయం నిర్ణయాధికారానికి, స్వతంత్ర దేశం ఏర్పాటుకు తగిన పరిస్థితులు అపుడు ‘ఏర్పడవచ్చు’. మొత్తం 20 అంశాలలో ఏదో ఒక మేరకు సానుకూలంగా తోచేవి ఇవి మాత్రమే. కాని, వీటితో సహా తక్కిన వాటిని నిశితంగా పరిశీలించి నట్లయితే, వాటిలో అత్యధికం ఇజ్రాయెల్, అమెరికాల ఆధిపత్యంతోపాటు ప్రత్యక్ష, పరోక్ష నియంత్రణలను కొనసాగించేవిగానే అర్థమవుతాయి. %ూశ్రీంశీ =ఝుం% – ఆరు నూరైనా లద్దాఖ్‌ను ఆరో షెడ్యూల్లో చేర్చాల్సిందే! అసలు ఆ ప్రణాళికే హమాస్‌కు ఒక ఉచ్చును పన్నటంగా అర్థమవుతుంది. ఏ విధంగానో ఒక్కొక్కటిగా చూద్దాము (1) పొరుగువారికి ప్రమాదకారి కాని విధంగా గాజాను డీ రాడికలైజ్ చేసి, టెర్రర్ ఫ్రీ జోన్‌గా మార్చుతాం. అక్కడ రాడికల్, టెర్రర్ ధోరణులు మొదటి నుంచి లేవు. ఇజ్రాయెల్, అమెరికాల విధానాలు, పాలస్తీనా దేశాన్ని నిరాకరించటం వల్లనే తలెత్తాయి. పాలస్తీనా ఏర్పడితే వాటంతట అవే సమసిపోతాయి. పాలస్తీనా ఏర్పాటుపై ఆ ప్రణాళికలో డొంక తిరుగుడుతనం, అస్పష్టతలు అనేకం ఉన్నాయి. అటువంటపుడు వీరి ఉద్దేశం రాడికలిజం పేరిట స్వతంత్ర ధోరణులను, యువతను ఈలోపే అణచివేయటమని తోస్తుంది. (2) ప్రజల మేలుకోసం గాజాను అభివృద్ధి పరచటమంటే ట్రంప్‌నెతన్యాహూల రియల్ ఎస్టేట్ ఆలోచనను దృష్టిలో ఉంచుకునా? తమ మేలు ఏమిటో నిర్ణయించుకునే అధికారం అక్కడి ప్రజలకు ఉంటుందా? (3) ఈ ప్రతిపాదనకు హమాస్ అంగీకరించినా ఇజ్రాయెల్ దాడులు ఆగి, సైన్యం ‘యథాస్థానంలో’ ఆగిపోతుంది తప్ప పూర్తిగా ఉపసంహరించుకోదు. దశల వారీగా, పూర్తిగా ఉపసంహరించునేందుకు ‘తగిన పరిస్థితులు’ ఏర్పడే వరకు (?) అక్కడే ఉండిపోతాయి. ఈ 9వ వివరమైన అంశం సారాంశం ఏమంటే, భవిష్యత్తులో ఎప్పటికైనా పాలస్తీనా దేశం ఏర్పడే లోగా అక్కడ దశ దిశ యావత్తూ అమెరికా, దాని మిత్రులు నిర్దేశించే విధంగా రూపుదిద్దుకుంటాయి. బోర్డ్ ఆఫ్ పీస్ పేరిట నెలకొల్పే ప్రధాన సంస్థకు ట్రంప్ అధ్యక్షుడవుతారు. అందులో టోనీ బ్లెయిర్ తోపాటు మరికొద్ది దేశాల అధినేతలు సభ్యులవుతారు. రోజువారీ పరిపాలన కోసం ఒక తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడుతుంది. అందులో నిపుణులైన పాలస్తీనియన్లతో పాటు అంతర్జాతీయ నిపుణులుంటారు. 2020 నాటి ట్రంప్ ప్రతిపాదనలు, సౌదీ ఫ్రెంచ్ ప్రతిపాదనలకు అనుగుణంగా పాలస్తీనా అథారిటీ ‘తనను తాను సంస్కరించుకుని’, పరిపాలనను స్వయంగా చేపట్టేందుకు ‘సిద్ధమయే వరకు’ ఈ ఏర్పాట్లు కొనసాగుతాయి. ఇపుడు ఈ అంశంలోని తెలివైన మెలికలను గమనించండి. యుద్ధ విరమణ జరిగి శాంతి ఏర్పడితే, పరిపాలన పోయేది అమెరికా అధ్యక్షుని బోర్డుతోపాటు, ఒక బయటి తాత్కాలిక ప్రభుత్వం చేతులోకి. పాలస్తీనియన్ల పాత్ర స్వల్పం. పాలస్తీనా అథారిటీ అనేది యథాతథంగానే బలహీనంగా మారి అమెరికా, ఇజ్రాయెల్ కనుసన్నలలో పని చేస్తున్నది. అటువంటి దిష్టి బొమ్మకైనా కొత్తగా ఏర్పడగల ఈ రెండు వ్యవస్థలలో నామకార్థపు పాత్ర మాత్రమే. భవిష్యత్తులో ఎపుడో అధికారం అప్పగించినా దాని స్థితి ఎట్లుండేదీ చెప్పనక్కర లేదు. ఈలోగా కూడా దానిని హాలులో ఒక పక్క కూర్చోబెడతారన్నమాట. అధికారం స్వీకరించగలగటానికి దానికి ఎన్ని షరతులు పెట్టారో గమనించండి. ఇక ఈ బోర్డులు, ప్రభుత్వాలు చేపట్టగల అభివృద్ధి నమూనా ఎవరి కోసం తయారవుతుందో ఎవరైనా ఊహించవచ్చు. గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలో సామ్రాజ్యవాదానికి మొదటి నుంచి రెండు ప్రయోజనాలున్నాయి. ఒకటి, అక్కడి ఇంధన నిల్వలు. రెండు, భౌగోళిక వ్యూహాల రీత్యా ఆ ప్రాంతం కీలకం కావటం. మూడవది ట్రంప్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఇటీవల కలిగిన రియల్ ఎస్టేట్ ఆసక్తి. ఇపుడు ట్రంప్, నెతన్యాహూలు కలిసి ఇంతకాలం యుద్ధం ద్వారా గాని, ఇపుడు శాంతి పేరిట గాని నెరవేర్చుకొనజూస్తున్న ప్రయోజనాలు ఇవేనన్న సందేహం కలగక మానదు. 10వ అంశాన్ని గమనిస్తే, ఇది కేవలం సందేహం కాదని, వాస్తవమని అర్థమవుతుంది. అంశంలో ఆధునిక నగారాల నిర్మాణం, అంతర్జాతీయ పెట్టుబడులు, అందుకు వీలు కలిగించేట్లు పరిపాలనను, భద్రతను సమన్వయం చేయటం గురించి సూటిగానే రాసారు. అందుకోసం ఒక సెజ్ ఏర్పాటు చేయగలమని 11వ అంశం ప్రకటిస్తున్నది. ఇతరు అంశాలు చెప్తున్న దాని ప్రకారం దీనంతటి అమలు సజావుగా సాగేందుకు వెంటనే హమాస్ పూర్తిగా ఆయుధాలను వదలటమే గాక, తమకు రక్షణ కల్పిస్తున్న టన్నెల్స్ అన్నిటినీ కూల్చివేయాలి.

# బీహార్‌లో కులం కార్డే కీలక పాత్ర

బీహార్ ఓటర్ల జాబితా వివాదం మధ్య, కొన్ని రోజుల్లోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల వ్యూహాలను మెరుగుపరుచుకుంటున్నాయి. కానీ యథాప్రకారం అభ్యర్థుల ఎంపికలో కులం కార్డే కేంద్ర బిందువు అవుతుంది. ఏదైనా ఎన్నికల్లో రెండు విధాలుగా ఓటర్లను ప్రలోభపరచవలసి ఉంటుంది. ఐదేళ్ల క్రితం లాలూప్రసాద్ అప్పటి ఎన్నికలను అగ్డా (అగ్ర వర్గాలు), పిచ్చడా (వెనుకబడిన వర్గాలు) మధ్య పోరాటంగా అభివర్ణించారు. బిజెపిని సంప్రదాయ అగ్రకులాల, ఉన్నత వర్గాల పార్టీగా ప్రకటించారు. 2024లో ‘ఇండియా కూటమి’ కూడా రెండు విధాలుగా ప్రచారాన్ని ముందుకు సాగించాలని ఆకాంక్షించింది. వెనుకబడిన వర్గాలపైనే దృష్టిపెట్టి మరింత సంరక్షణ వారికి అవసరమని ప్రచారం సాగించింది. మరిన్ని కనుగొనండి ఈ–పేపర్ చందా వ్యాపార వార్తలు రాజకీయ విశ్లేషణ పుస్తకాలు బ్రేకింగ్ న్యూస్ తాజా వార్తలు క్రైమ్ థ్రిల్లర్ పుస్తకాలు జ్యోతిష్య సేవలు తెలంగాణ న్యూస్ స్థానిక వార్తలు ఇ–పేపర్ సబ్‌స్క్రిప్షన్ బీహార్‌లో వెనుకబడిన వర్గాల సమీకరణకు సుదీర్ఘ చరిత్ర ఉంది. వలస కాలంనుంచే ఈ తరహా ఉద్యమాలు మొదలయ్యాయి. ఇవి రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టాయి. ఈ వెనుకబడిన వర్గాల సమీకరణే ఎన్నికల పోటీకి సాధనంగా ఉపయోగపడుతుంది. ఉన్నతవర్గాలు, తక్కువస్థాయి వర్గాలు అన్న తేడాయే విచక్షణకు దారితీస్తుంది. ఏదెలాగున్నా పొత్తులు, ప్రతిపొత్తుల ఆట, మొత్తంమీద పార్టీ వ్యవస్థలో రాజకీయ చీలికలు ఈ రెండు కోణాల దృష్టిని నిత్యం క్లిష్టం చేస్తున్నాయి. చారిత్రకంగా చూస్తే బిజెపి అభ్యర్థుల ఎంపిక ఉన్నత కులాల అనుకూలంగానే ఉంటుంది. 2020 లో బిజెపి 74 మంది ఎంఎల్‌ఎల్లో 33 మంది (40%) ఉన్నత కులాల వారే. అలాగే ఎక్కడా బిజెపి ముస్లిం అభ్యర్థులను ఎంపిక చేయదు. అంటే దీని అర్థం మిగతా అభ్యర్థులు ఒబిసి(26), ఇబిసి(2) నుంచి ఎంపిక చేసిన వారే. దీనికి విరుద్ధంగా జెడియు 43 మంది ఎంఎల్‌ఎల్లో 22 మంది ఒబిసి, ఇబిసిలకు చెందినప్పటికీ కేవలం 10 మంది మాత్రమే ఉన్నత కులాల వారు ఉన్నారు. – ప్రజా సేవకుడు... పార్టీ విధేయుడు చాలామంది జెడియు ఎంఎల్‌ఎల్లో ఏడుగురు కుర్మీలు, నలుగురు యాదవులతో కలుపుకుని స్థానిక ప్రాధాన్యం కలిగిన ఒబిసి గ్రూపులకు చెందినవారే. మరోవైపు ఆర్‌జెడి నిర్మొహమాటంగా పూర్తిగా యాదవులకే అనుకూలంగా ఉంటుంది. 2020లో ఆర్‌జెడి



అవకాశం ఉన్నంత వరకు సీట్ల సర్దుబాటు ఒప్పందాన్ని సద్వినియోగం చేసుకుంది. 44 సీట్లలో 26ను గెలుచుకుంది. బిజెపి, జెడియుకు భిన్నంగా ఆర్‌జెడి ముస్లిం అభ్యర్థులను నియమించింది. కాంగ్రెస్ కూడా అలాగే చేసింది. వాస్తవానికి ప్రధాన పార్టీలన్నిటిలో కాంగ్రెస్ లోనే ముస్లిం ఎంఎల్‌ఎల జనాభా ఎక్కువ. కానీ అది కూడా బీహార్‌లో అతిచిన్న నాలుగు పార్టీల్లో ఒకటిగా మిగిలిపోతుంది. 2000 సంవత్సరం మొదట్లో లాలూ తగ్గిపోవడంతో కుర్మీలు/కుష్వాహాలు, మరికొంతమంది ఇబిసిలతోపాటు యాదవేతర ఒబిసిల ప్రాతినిధ్యానికి చోటు లభించింది. – జనాలను కూడగట్టి..వారి ప్రాణాలనే పణంపెట్టి! మరిన్ని కనుగొనండి క్రైమ్ థ్రిల్లర్ పుస్తకాలు ఆంధ్రప్రదేశ్ వార్తలు వ్యాపార వార్తలు వార్తల సబ్‌స్క్రిప్షన్ ఆధ్యాత్మిక పుస్తకాలు బ్రేకింగ్ న్యూస్ క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు వ్యాపార సలహా సేవలు ఆధ్యాత్మిక కంటెంట్ ఇ–పేపర్ సబ్‌స్క్రిప్షన్ 2020లో తొమ్మిది వేర్వేరు గ్రూపులనుంచి వైవిధ్యంగా 28మంది ఒబిసి ఎంఎల్‌ఎలను ఎంచుకుంది. వీరిలో చాలావరకు బనియాలు, యాదవులు కూడా ఉన్నారు. బిజెపి, జెడియు లేదా ఆర్‌జెడి ఏదైనా ఎన్నికైన ఒబిసి ఎంఎల్‌ఎల్లో మెజార్టీ స్థానిక ప్రాధాన్యం కలిగిన సామాజిక వర్గాలవారే ఎంపికయ్యారు. ఇబిసిలు ప్రచార వాక్చాతుర్యానికి కేంద్రబిందువే అయినప్పటికీ, చాలావరకు మినహాయింపబడ్డారు. బీహార్ జనాభాలో ఇబిసిలు దాదాపు 36 శాతం నుంచి 40 శాతం ఉన్నప్పటికీ, 2020 అసెంబ్లీలో వారి ప్రాతినిధ్యం కేవలం 11 శాతానికి పరిమితమైంది. చాలా పార్టీలు తమ టికెట్ల పంపిణీలో వైవిధ్యం చూపించినప్పటికీ ఫలితాలలో పెద్ద చీలిక కనిపించింది. తీవ్రమైన కుల విభజనే కీలకమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22 శాతం ఓట్లతో ఆర్‌జెడి అతిపెద్ద పార్టీగా తెరపైకి వచ్చింది. 2014 నుంచి హిందీ బెల్టులో బిజెపి ఆధిపత్యం వహిస్తున్నా ఓట్లలో అయిదోవంతు మాత్రమే పొందగలిగింది. %ూశ్రీంశీ =ఝుం% – నాగపూర్‌ను ముంచెత్తిన బౌద్ధ సంద్రం అభ్యర్థుల ఎంపికలో వైవిధ్యం చూపించాలని బిజెపి కాంక్షిస్తున్నా, అధికారంలో ఉండడానికి మిత్రవర్గాల పొత్తుపైనే ఆధారపడవలసి వస్తోంది. ముఖ్యంగా దాని ప్రధాన మిత్రపక్షం జెడియు తన జాతి మతపరమైన జాతీయవాద భాగాన్ని పంచకుండా ఇప్పటికీ సెక్యులర్‌శక్తిగా తన అస్తిత్వాన్ని ప్రదర్శిస్తోంది. కులాల చీలిక, వెనుకబడిన వర్గాల సుదీర్ఘ చారిత్రక ప్రభావం బిజెపి హిందుత్వవాదాన్ని అడ్డుకుంటున్నాయి. సామాజిక, ఎన్నికల పొత్తుల నిర్మాణానికే మొగ్గుచూపుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ వంటి చరిష్మా కలిగిన హిందుత్వరాజకీయ నేత లేకపోవడం కూడా బిజెపికి మైనస్ పాయింటే. మతపరమైన కేంద్రీకరణ బీహార్‌లో చాలా తక్కువ ప్రభావం చూపుతుంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే బీహార్ రాజకీయ వ్యాకరణ మౌలిక స్వరూపం మారే అవకాశం లేదు. 2023లో నితీశ్‌కుమార్ నిర్వహించిన కులాల గణన బట్టి బీహార్ రాజకీయాల్లో కులమే ప్రధాన బలమైన పునాదిగా వెల్లడవుతోంది. అయితే ఈసారి రెండు కోణాలనుంచి అత్యంత ముఖ్యమైన అనిశ్చితి పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# ఇంట్లో ఒక రూమ్‌లో చేసే బిజినెస్.. అతి తక్కువ పెట్టుబడితో నెలకు లక్షల్లో ఆదాయం! దెబ్బకు లైఫ్ సెట్టు!




కుంకుమ పువ్వు సాగుతో లక్షల ఆదాయం పొందడం సులువు. ఏరోపోనిక్స్ పద్ధతిలో తక్కువ స్థలంలో, తక్కువ శ్రమతో ఇంట్లోనే కుంకుమ పువ్వు ను పండించవచ్చు. కిలోకు రూ.5 లక్షల వరకు ధర పలికే ఈ 'ఎర్రబంగారం'కి మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది.%వందలో తొంభై మందికి లైఫ్‌లో ఒక్కసారైనా బిజినెస్ చేయాలనే ఆలోచన వచ్చి ఉంటుంది. చాలా మందికి ఏదో ఒక బిజినెస్ చేయాలనే కోరిక ఉంటుంది. కానీ, ఏ బిజినెస్ చేయాలి? ఎలా మొదలుపెట్టాలి? ఎంత పెట్టుబడి అవుతుంది? ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వస్తువు ఏది అనే విషయాలపై సరైన అవగాహన ఉండదు. అవన్ని స్పష్టంగా తెలిస్తే చాలా మంది ఇప్పటికిప్పుడు కూడా బిజినెస్ షురూ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అలాంటి వారి కోసమే ఓ అద్భుతమైన బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం..కుంకుమ పువ్వు ఎక్కడ పండుతుంది అంటే వెంటనే టక్కున చెప్పే పేరు కశ్మీర్. నిజానికి ఇప్పుడు ఆ పువ్వును ఎక్కడైనా పండించొచ్చు. దీని మార్కెట్ ధర కిలోకు ఏకంగా రూ.5 లక్షల వరకు ఉంది. అదే అంతర్జాతీయ మార్కెట్‌లో ఏకంగా రూ.15 లక్షల వరకు ఉంది. పెద్దగా శ్రమ పడకుండా పెట్టుబడి పెట్టి రోజులో కొంత సమయం కేటాయించి లక్షల్లో సంపాదించే అవకాశం ఉంది కుంకుమ పువ్వు బిజినెస్‌లో. పైగా పెద్ద పెద్ద భూములు కూడా అవసరం లేదు. ఒక 400 చదరపు అడుగుల రూమ్ ఉంటే చాలు వ్యాపారం మొదలు పెట్టెయ్యొచ్చు.

కుంకుమ పువ్వుకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. స్వీట్స్ తయారీలో, కాస్మెటిక్స్ తయారీలో ఇలా అనేక రకాలుగా దీన్ని వాడతారు. గర్భిణీ స్త్రీలకు కూడా ఇది పాలల్లో వేసుకు తాగితే మంచిదని చెప్తారు. ఇలా అనేక రకాలుగా దీని వాడకం ఎక్కువగా ఉంటుంది. ఎర్రబంగారం గా పిలిచే ఈ కుంకుమ పువ్వు కు ఉన్న డిమాండ్ తో దీని ఇప్పుడు దేశవ్యాప్తంగా అనేక మంది సాగు చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. చల్లటి వాతావరణం లో పెరిగే ఈ పంటను ఇంట్లో ఎలా సాగు చెయ్యటం అనే డౌట్ మీకు రావొచ్చు. నిజానికి వాటిని మన ఇంట్లోని ఒక రూమ్‌లోనే పండించవచ్చు. అలా పండించే విధానాన్ని 'ఏరోపోనిక్స్' సాగు అంటారు.ఏరోపోనిక్స్ పద్ధతిని 1970లలో అమెరికా శాస్త్రవేత్త టెడ్ గ్రీగ్ (అనే అతను కోసం రూపొందించారు. అంతరిక్షంలో స్పేస్ స్టేషన్స్ లో సాగు కోసం ఈ సాంకేతికతను అభివృద్ధి చేసారు. తరువాత ఈ సాంకేతికతను భూమిపై వ్యవసాయంలో ఉపయోగించి ఇక్కడ వ్యవసాయం మొదలుపెట్టారు. దీనికి ఉన్న ఒకే ఒక్క ప్లస్ పాయింట్ తక్కువ స్థలం, తక్కువ నీరు, పైగా మట్టి అవసరం లేనే లేదు.దీని కోసం ఒక రూమ్ కావాలి. ఆ రూమ్ చల్లాగా ఉండేందుకు %ఏసీ% పెట్టుకోవాలి. అలాగే ఐరన్ రాక్ లు అవసరం ఉంటుంది. ఈ రాక్ లు 6 అడుగుల ఎత్తులో ఒక్కో రాక్ లో 5 అరలు వచ్చేలా చేయించుకోండి. ఓపెన్ గా ఉండాలి. మనం ప్లాస్టిక్ తొట్టెలు పెట్టుకోవానికి అనువుగా ఉండాలి. ఇక ఒక హ్యూమిడిఫైర్ అవసరం పడుతుంది. గాలిలో తేమ శాతాన్ని కంట్రోల్ లో ఉంచడానికి ఇది అవసరం పడుతుంది. ఇంతే ఇక మెషినరీ అవసరం పెద్దగా ఏమి ఉండదు.

# వ్యాపారం

## సిబిల్ స్కోర్ 700 దాటితే బోలెడు బెనిఫిట్స్! అవేంటంటే




క్రెడిట్ కార్డు లేదా లోన్ వంటివి పొందాలంటే దానికి సిబిల్ స్కోర్ చాలా కీలకం. సిబిల్ స్కోర్ 650 పాయింట్లు దాటితో మంచి స్కోర్ కింద పరిగణిస్తారు. ఒకవేళ మీ స్కోర్ 700 దాటితే మీది ఎక్స్ లెంట్ స్కోర్ కింద లెక్క. ఈ స్కోర్ ఉన్నవాళ్లకు చాలా బెనిఫిట్స్ ఉంటాయి. అవేంటంటే..మీ ఫైనాన్సియల్ హిస్టరీని బట్టి కొన్ని క్రెడిట్ ఏజెన్సీలు సిబిల్ స్కోర్ ను అంచనా వేస్తాయి. ఈ స్కోర్ ఎంత ఎక్కువ ఉంటే మీరు ఆర్థికంగా అంత బాధ్యతాయుతంగా ఉన్నారని అర్థం. అందుకే ఎక్కువ స్కోర్ ఉన్నవాళ్లకు త్వరగా లోన్స్ అప్రూవ్ అవుతుంటాయి. అయితే క్రెడిట్ స్కోర్ లో 700 అనేది బెంచ్ మార్క్ వంటిది. మీ స్కోర్ 700 దాటితే మీకు చాలా ప్రయోజనాలు ఉంటాయి. వాటిలో కొన్ని ఇవీ..సిబిల్ స్కోర్ 700 దాటిన వాళ్లకు తక్కువ వెరిఫికేషన్ ప్రాసెస్ ఉంటుంది. చాలా తక్కువ డాక్యుమెంటేషన్ తోనే లోన్ అప్రూవ్ అవుతుంది. ఒకవేళ స్కోర్ తక్కువ ఉంటే ఎక్కువ పత్రాలు సమర్పించాల్సి వస్తుంది. వెరిఫికేషన్ ప్రాసెస్ కూడా లేట్ అవుతుంది. సిబిల్ స్కోర్ 700 కంటే ఎక్కువ ఉన్నవారికి కొన్ని బ్యాంకులు తక్కువ వడ్డీకి లోన్ మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే స్కోర్ లో ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా స్థిరంగా 700 పైన మెయింటెయిన్ అవుతుంటే ఈ బెనిఫిట్ ఉంటుంది.

సిబిల్ స్కోర్ 700 దాటిన వాళ్లు లోన్ అమౌంట్ కూడా పెరుగుతుంది. 650 పాయిట్ల ఉన్నవారికంటే రెట్టింపు లోన్ అమౌంట్ ను వీళ్లకు లభిస్తుంది. అలాగే వీళ్లకు ఇప్పటికే ఉన్న లోన్ కి తక్కువ వడ్డీకి రీఫైనాన్స్ ఆప్షన్ కూడా ఉంటుంది.

సిబిల్ స్కోర్ 700 పాయింట్లు మెయింటెయిన్ చేస్తున్నవాళ్లకు బ్యాంకులు ప్రీమియం క్రెడిట్ కార్డులు ఆఫర్ చేస్తుంటాయి. వీటివల్ల రివార్డ్ పాయింట్స్, షాపింగ్ డిస్కౌంట్స్ వంటి అదనపు బెనిఫిట్స్ పొందొచ్చు.

# స్టార్ ప్లేయర్ సడెన్ నిర్ణయం..
## ఆరేళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ




బీసీసీఐ లాగే ఇప్పుడు పొరుగు దేశం పాకిస్తాన్ కూడా దేశవాళీ క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకుంటోంది. అంతర్జాతీయ మ్యాచ్‌లలో లేని ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ టోర్నమెంట్‌లలో ఆడాలని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. అదే తరహాలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వి కూడా తమ ఆటగాళ్లు దేశంలోని అతిపెద్ద టోర్నమెంట్ అయిన క్వాయిడ్-ఎ-ఆజం ట్రోఫీ ఆడాలని ఆదేశాలు జారీ చేశారు. బీసీసీఐ ఇటీవల దేశవాళీ క్రికెట్‌పై కఠినంగా వ్యవహరిస్తోంది. ఆటగాళ్లు అంతర్జాతీయ విధుల్లో లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని బీసీసీఐ స్పష్టం చేసింది. సరిగ్గా ఇలాంటిదే పాకిస్తాన్‌లో కూడా జరుగుతోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహసిన్ నఖ్వి తన ఆటగాళ్లను దేశంలోని పెద్ద టోర్నమెంట్ అయిన కాయదే ఆజమ్ ట్రోఫీలో ఆడాలని ఆదేశించారు. ఈ ఆదేశాల తర్వాత, పాకిస్తాన్‌కు చెందిన ఒక స్టార్ ఆటగాడు దాదాపు ఆరేళ్ల తర్వాత ఈ టోర్నమెంట్‌లోకి రీఎంట్రీ ఇవ్వబోతున్నాడు.పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ ఆజమ్ ఆరేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాయదే ఆజమ్ ట్రోఫీలో ఆడబోతున్నాడు. ఇది అతని కెరీర్‌కు ఒక ముఖ్యమైన మలుపు కావచ్చు. బాబర్ రెడ్-బాల్ క్రికెట్‌లోకి లాహోర్ వైట్స్ తరపున తిరిగి ప్రవేశిస్తున్నాడు. అతను చివరిసారిగా 2019లో ఈ టోర్నమెంట్‌లో ఆడాడు. అప్పుడు అతను సెంట్రల్ పంజాబ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించి ఫైనల్‌లో విజయం సాధించాడు.

ఆ తర్వాత అతను ఈ టోర్నమెంట్‌లో ఆడలేదు.అక్టోబర్ 12 నుండి లాహోర్‌లో సౌత్ ఆఫ్రికాతో ప్రారంభం కానున్న 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు బాబర్ టెస్ట్ జట్టులో ఉన్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌కు ముందు, పాకిస్తాన్ టీమ్ మేనేజ్‌మెంట్ చాలా మంది పెద్ద ఆటగాళ్లను దేశవాళీ క్రికెట్ ఆడాలని ఆదేశించింది. పీసీబీ అధ్యక్షుడు మొహసిన్ నఖ్వి ఆదేశాల మేరకు, వికెట్ కీపర్ మొహమ్మద్ రిజ్వాన్, సల్మాన్ అలీ ఆగా, హసన్ అలీ, సాజిద్ ఖాన్ కూడా కాయదే ఆజమ్ ట్రోఫీలో ఆడనున్నారు.

ఇది అంతర్జాతీయ ఆటగాళ్లకు మ్యాచ్ ప్రాక్టీస్ అందిస్తుంది. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇస్తుంది.పాకిస్తాన్ ముఖ్యమైన దేశవాళీ రెడ్-బాల్ టోర్నమెంట్ అయిన కాయదే ఆజమ్ ట్రోఫీ 10 బలమైన జట్ల మధ్య నిర్వహిస్తారు. ఇందులో ఎబటాబాద్, బహవల్పూర్, ఫాటా, ఫైసలాబాద్, ఇస్లామాబాద్, కరాచీ బ్లూస్, లాహోర్ వైట్స్, ముల్తాన్, పెషావర్, సియాల్‌కోట్ జట్లు ఉన్నాయి. మొదటి రౌండ్ మ్యాచ్‌లు అక్టోబర్ 9న ముగుస్తాయి. ఇది పాకిస్తాన్ జట్టుకు సౌతాఫ్రికాతో టెస్ట్ మ్యాచ్‌లకు సిద్ధం కావడానికి ఒక ప్రాక్టీస్ లా ఉంటుంది. ఈ టోర్నమెంట్ ద్వారా ఆటగాళ్లు మ్యాచ్ ఫిట్‌నెస్, ఫామ్‌ను తిరిగి పొందడానికి అవకాశం లభిస్తుంది.

# క్రీడలు

## రోహిత్ శర్మకు ఊహించని షాక్




కాగా టీ20 వరల్డ్ కప్ విజయం తర్వాత టీ20 ఫార్మాట్‌కు, ఆ తర్వాత టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ. కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. రోహిత్.. వన్డే వరల్డ్ కప్ 2027 వరకు ఈ ఫార్మాట్ ఆడాలని అనుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. మరి అప్పటి వరకు రోహితే కెప్టెన్‌గా ఉంటాడని అంతా భావించారు. కానీ, అనూహ్యంగా రోహిత్‌ను తప్పించి, అతని ప్లేస్‌లో శుబ్‌మన్ గిల్‌ను బీసీసీఐ కెప్టెన్‌గా నియమించింది. దీంతో టెస్టు, వన్డే రెండు ఫార్మాట్లకు టీమిండియా కెప్టెన్ అయ్యాడు గిల్. టీ20 జట్టుకు మాత్రం సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. కాగా గిల్ కెప్టెన్‌గా ఆస్ట్రేలియాతో వారి దేశంలో ఈ నెల 19 నుంచి మూడు వన్డేలు ఆడనుంది. అలాగే 5 టీ20ల సిరీస్ కూడా ఆడుతుంది. ఆసీస్ టూర్‌కు భారత వన్డే జట్టులో శుభ్‌మన్ గిల్ , రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్ , అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, విరాట్ కోహ్లి ఉన్నారు. భారత టీ20 జట్టులో సూర్యకుమార్ యాదవ్ , అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ , తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ , వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు.

## మెడిసిన్‌లో ముగ్గురికి నోబెల్ - రోగనిరోధక శక్తిపై పరిశోధనకు అత్యున్నత పురస్కారం




ఈ ఏడాది వైద్య శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలు నోబెల్ పురస్కారానికి ఎంపిక అయ్యారు. రోగనిరోధక వ్యవస్థపై మేరీ ఇ.బ్రుంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమోన్ సకాగుచి చేసిన పరిశోధనలకు గాను నోబెల్ కమిటీ వారిని ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది. వారు చేసిన పరిశోధనలు క్యాన్సర్, ఆటో ఇమ్యూన్ రోగాలకు నూతన చికిత్సా విధానాల అభివృద్ధికి దోహదపడ్డాయి. నోబెల్‌కు ఎంపికైన వారికి డిప్లొమా, బంగారం పతకంతో సహా 11 మిలియన్ స్వీడిష్ క్రోనార్‌లు (సుమారు రూ.10.38 కోట్లు) అందిస్తారు.

2025 నోబెల్ అవార్డు ప్రకటన- షెడ్యూల్ ఇదే!

అక్టోబర్ 6 : మెడిసిన్ లేదా ఫిజియాలజీలో అవార్డుకు ఎంపికైన వారిని- వాలెన్‌బర్గ్‌సాలెన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లో జరిగే నోబెల్ అసెంబ్లీ ప్రకటిస్తుంది. (ఇవాళ ప్రకటించింది.)

అక్టోబర్ 7 : భౌతిక శాస్త్రంలో అవార్డుకు ఎంపికైన వారిని- స్టాక్‌హోమ్‌లోని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటిస్తుంది.

అక్టోబర్ 9 : సాహిత్యంలో అవార్డుకు ఎంపికైన వారిని- స్టాక్ హోమ్‌లోని స్వీడిష్ అకాడమీ ప్రకటిస్తుంది.

అక్టోబర్ 10 : నోబెల్ శాంతి బహుమతిని ఓస్లోలోని నార్వేజియన్ నోబెల్ కమిటీ ప్రకటిస్తుంది.

అక్టోబర్ 13 : ఆర్థిక శాస్త్రంలో స్వెరిజెస్ రిక్స్‌బ్యాంక్ బహుమతిని- స్టాక్‌హోమ్‌లోని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటిస్తుంది.

నోబెల్ చరిత్ర

నోబెల్ ప్రైజ్ వెబ్‌సైట్ ప్రకారం, స్వీడెన్‌కు చెందిన దిగ్గజ రసాయన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త అయిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ గుర్తుగా ఏటా డిసెంబర్ 10న ఈ పురస్కారాలు అందిస్తారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని నోబెల్ కమిటీ ఇందుకు ఎంపిక చేస్తుంది. వాస్తవానికి ఆల్‌ఫ్రెడ్ నోబెల్ జీవిత చరమాంకంలో ఒక వీలునామా రాశారు. అందులో తన జ్ఞాపకార్థం, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చినవారికి నోబెల్ బహుమతి ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం తన సంపద మొత్తాన్ని కేటాయించారు. దీనితో 1900 సంవత్సరం జూన్ 29న నోబెల్ ఫౌండేషన్ ఏర్పాటైంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ చనిపోయే సమయానికి, నోబెల్ ఫౌండేషన్ పరిధిలోని ఆయన ఆస్తుల విలువ రూ.29.34 కోట్లు. 2024 సంవత్సరం వచ్చేసరికి ఆయన సంపదల విలువ బాగా పెరిగిపోయి ఏకంగా రూ.2,300 కోట్లకు చేరడం విశేషం.

నోబెల్- కీలక ఘట్టాలు

1901లో మొదటిసారిగా నోబెల్ అవార్డులను ప్రధానం చేశారు.

1969లో ఆర్థిక శాస్త్రంలో విశేష కృషి చేసిన వారికి నోబెల్ ఇవ్వడం ప్రారంభించారు.

మొత్తం 6 విభాగాల్లో నోబెల్ అవార్డులను అందిస్తున్నారు.

ఏటా అక్టోబర్‌లో నోబెల్ అవార్డు విజేతలను ప్రకటిస్తారు.

డిసెంబర్ 10న విజేతలకు నోబెల్ అవార్డును అందిస్తారు.

నోబెల్ నామినేషన్ ప్రక్రియ

నోబెల్ కమిటీ- నామినేషన్లకు సంబంధించిన వివరాలను చాలా గోప్యంగా ఉంచుతుంది. నోబెల్ నియమాల ప్రకారం, కమిటీలోని జడ్జీలు 50 ఏళ్ల పాటు ఈ అవార్డులకు సంబంధించి బహిరంగంగా ఎలాంటి చర్చలు చేయకూడదు.

మరో కీలకమైన విషయం ఏమిటంటే, వ్యక్తులు తమను తాము స్వయంగా నోబెల్ అవార్డులకు నామినేట్ చేసుకోలేరు. కానీ ఇతరులు సదరు వ్యక్తులను ఎన్నిసార్లు అయినా నామినేట్ చేయవచ్చు. ఇలా ఇతర వ్యక్తులను నామినేట్ చేసేవారు తమ సిఫార్సులను బహిరంగంగా ప్రకటించుకోవచ్చు. వాస్తవానికి సైన్స్ విభాగంలో నోబెల్ పొందాలంటే, శాస్త్రవేత్తలు చాలా ఏళ్లు నిరీక్షించాల్సి ఉంటుంది. అంతేకాదు వారి పరిశోధన కాల పరీక్షకు నిలబడుతుందని నిరూపించాల్సి ఉంటుంది.

## అమెరికాలో భారత సంతతి వ్యాపారి దారుణ హత్య

అగ్రరాజ్యం అమెరికాలో భారత సంతతి వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు . పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్ లో తన మోటెల్ బయట అతడిపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో భారత సంతతి వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.వివరాల్లోకి వెళితే.. భారత సంతతికి చెందిన 51 ఏళ్ల రాకేష్ ఎహాగబాన్ రాబిన్సన్ టౌన్‌షిప్‌లో మోటెల్ నడుపుతున్నారు. శుక్రవారం సాయంత్రం సమయంలో మోటెల్ వెలుపల పార్కింగ్ వద్ద కాల్పుల శబ్దం వినబడటంతో రాకేష్ బయటకు వెళ్లాడు. అక్కడ గొడవ జరుగుతుండటాన్ని గమనించి ఆపేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో నిందితుడు స్టాన్లీ యూజీన్ వెస్ట్ (37).. రాకేష్ తలపై తుపాకీతో కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో రాకేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఘటనకు సంబంధించిన దృష్యాలు మోటెల్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు గత రెండు వారాలుగా రాకేష్ మోటెల్‌లోనే అద్దెకు దిగినట్లు పోలీసులు తెలిపారు. అతడి కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు.

## మౌంట్ ఎవరెస్ట్‌పై మంచు తుఫాను బీభత్సం.. చిక్కుకుపోయిన 1,000 మంది ట్రెక్కర్స్



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ పై మంచు తుఫాను బీభత్సం సృష్టించింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ పై మంచు తుఫాను బీభత్సం సృష్టించింది. సుమారు 1,000 మంది పర్వతారోహకులు వేల అడుగుల ఎత్తులో ఈ తుఫానులో చిక్కుకుపోయారు. రంగంలోకి దిగిన రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి.టిబెట్ లో ఎవరెస్ట్ పర్వతం తూర్పువాలు వైపు రెండు రోజుల క్రితం నుంచి విపరీతంగా మంచు పడుతోంది. అది ఆదివారం నాటికి తుఫానుగా మారిపోయింది. ఈ ప్రభావంతో కర్మా వ్యాలీ, కాంగ్షుంగ్ వైపు ట్రెక్కింగ్ చేస్తున్న వాళ్లు క్యాంప్ సైట్ల వద్ద చిక్కుకుపోయారు. రంగంలోకి దిగిన అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తుఫాను కారణంగా మంచు చరియలు విరిగిపడి మూసుకుపోయిన దారులను స్థానికుల సాయంతో క్లియర్ చేస్తున్నారు.ఇప్పటి వరకూ దాదాపు 350 మందిని రక్షించినట్లు సమాచారం. వాళ్లందరినీ నాటికే క్యూదాంగ్ పట్టణానికి తరలించారు. మరో 200 మందిని దశలవారీగా కిందకు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. 16 వేల అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో వారంతా చిక్కుకుపోయినట్లు చైనా మీడియా పేర్కొంది. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించింది.

# నువ్వు చాలా నెగెటివ్ మనిషివి"- ఫోన్‌కాల్‌లో నెతన్యాహూపై ట్రంప్ ఫైర్!

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తానే పెద్దన్నను అని మరోసారి నిరూపించుకున్నారు. ఇటీవలే ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూకు తనదైన స్టైల్‌లో క్లాస్ పీకారు. "నువ్వు చాలా నెగెటివిటీని కలిగి ఉన్నావ్" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. తాజాగా ఏ శుభవార్తను చెప్పేందుకు నెతన్యాహూకు ట్రంప్ ఫోన్ కాల్ చేశారు? ట్రంప్‌నకు బీపీని పెంచేలా నెతన్యాహూ ఇచ్చిన రిప్లై ఏమిటి? ట్రంప్‌ను సంతోషపెట్టేలా పాలస్తీనా మిలిటెంట్ సంస్థ 'హమాస్' ఏం చేసింది? ఈ కథనంలో తెలుసుకుందాం.ఇజ్రాయెల్ ప్రభుత్వం, పాలస్తీనా మిలిటెంట్ సంస్థ 'హమాస్' మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదర్చడానికి అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ బాగా కష్టపడుతున్నారు. అమెరికా రూపొందించిన '20 పాయింట్ల శాంతి ప్రణాళిక'పై ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు అన్ని మార్గాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇజ్రాయెలీ బందీలను అందరినీ బేషరతుగా హమాస్ విడుదల చేయాలనే కీలక ప్రతిపాదన ఈ శాంతి ప్రణాళికలో ఉంది. దీనికి అక్టోబరు 3న (శుక్రవారం) హమాస్ అంగీకారం తెలిపింది. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఊహించని పరిణామం. వాస్తవానికి శాంతి ప్రణాళికను హమాస్ తిరస్కరిస్తుందని ఆయన అంచనా వేశారు. దీంతో వెంటనే ట్రంప్ ఆనందంతో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూకు ఫోన్ కాల్ చేశారు. "అమెరికా ప్రతిపాదిత శాంతి ఒప్పందానికి హమాస్ ఓకే చెప్పింది. ఇజ్రాయెలీ బందీల విడుదలకు అంగీకారం తెలిపింది. ఇదొక గుడ్ న్యూస్" అని ట్రంప్ చెప్పారు. కానీ నెతన్యాహూ వైపు నుంచి ఆశ్చర్యపరిచేలా స్పందన వచ్చింది.

"హమాస్ స్పందన అనేది అమెరికా ప్రతిపాదనలను తిరస్కరించినట్టుగా కనిపిస్తోంది. ఇందులో సెలబ్రేట్ చేసుకోవడానికి ఏమీ లేదు. హమాస్ స్పందనలో అర్థమే లేదు. హమాస్ సానుకూలంగా స్పందించింది అని జరుగుతున్న ప్రచారాన్ని ఆపడానికి అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేస్తే బాగుంటుంది" అని నెతన్యాహూ బదులిచ్చారు. ఇది విని ట్రంప్ అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. "నువ్వు ఎప్పుడూ ఎందుకింత దారుణమైన నెగెటివిటీని కలిగి ఉంటావో నాకు అర్థం కావడం లేదు. ఇదొక విజయం. దీన్ని స్వాగతించు" అని అమెరికా ప్రెసిడెంట్ ముక్కుసూటిగా హితవు పలికారు. తద్వారా గత రెండేళ్లుగా జరుగుతున్న గాజా యుద్ధాన్ని ఇక ఆపాల్సిందే అనే పరోక్ష సందేశాన్ని నెతన్యాహూకు ట్రంప్ ఇచ్చారు. ఒకవేళ శాంతి ప్రణాళికకు హమాస్ అంగీకారం తెలిపితే, ఇజ్రాయెల్ కూడా అందుకు ఓకే చెప్పాల్సిందే అనే భావనతో అమెరికా ప్రెసిడెంట్ ఉన్నారని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. ట్రంప్, నెతన్యాహూ ఫోన్‌కాల్ సంభాషణ గురించి అగ్రరాజ్యం అధికార వర్గాలు సమాచారాన్ని ఇచ్చాయంటూ అమెరికాలో మీడియాలో కథనాలు ప్రచురితం అయ్యాయి.

అక్టోబరు 3న (శుక్రవారం) నెతన్యాహూతో ఫోన్ కాల్ ముగిసిన వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన విడుదల చేశారు. గాజాపై వైమానిక దాడులను వెంటనే ఆపాలని ఇజ్రాయెల్‌ను ఆయన కోరారు. ఈ ప్రకటన వెలువడిన 3 గంటల తర్వాత, గాజాపై వైమానిక దాడులను ఆపాలని వాయుసేనకు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూ ఆదేశాలు జారీ చేశారు. తదుపరిగా అమెరికాలోని ఓ మీడియా సంస్థకు ట్రంప్ ఇంటర్వ్యూ ఇస్తూ, గాజా శాంతి ఒప్పందానికి తాము చాలా చేరువలో ఉన్నామని వెల్లడించారు. ఇంకొన్ని రోజుల్లోనే ఈ ఒప్పందం ఖరారయ్యేలా తాను కసరత్తును వేగవంతం చేస్తానన్నారు. "ఈ యుద్ధంలో గెలిచేందుకు నెతన్యాహూకు ఇది మంచి అవకాశం. తప్పకుండా ఆయన శాంతి ఒప్పందానికి అంగీకారం తెలుపుతారని అనుకుంటున్నా. నెతన్యాహూకు మరో దారి లేదు. నేను



చెప్పింది ఫాలో అయితే అంతా మంచే జరుగుతుంది" అని ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు.

మొత్తం మీద ప్రస్తుతానికి గాజాపై వైమానిక దాడులను ఇజ్రాయెల్ ఆపేసింది. ఈ నేపథ్యంలో సోమవారం రోజు (అక్టోబరు 6న) ఈజిప్ట్‌లోని కైరో నగరం వేదికగా హమాస్, ఇజ్రాయెల్ ప్రతినిధులు కీలక చర్చలు జరపనున్నారు. హమాస్ టీమ్‌కు ఖలీల్ అల్ హయ్య సారథ్యం వహిస్తారు. ప్రధానంగా 47 మంది ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేసే అంశం, వందలాది మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ రిలీజ్ చేసే అంశం గురించి సంప్రదింపులు జరపనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, తాత్కాలికంగా తొలి విడత శాంతి ఒప్పందాన్ని ఏ తేదీ నుంచి అమల్లోకి తేవాలనే దానిపైనా ఈ చర్చల్లోనే ఒక నిర్ణయానికి వస్తారని సమాచారం. అమెరికా ప్రతిపాదించిన 20 పాయింట్ల శాంతి ప్రణాళికలోని పలు అంశాలపైనా ఇజ్రాయెల్, హమాస్ ప్రతినిధులు డిస్కస్ చేయనున్నారు. కాగా, కైరోలో ఇజ్రాయెల్ - హమాస్ చర్చలు ముగిసిన తర్వాత, ఇజ్రాయెలీ ప్రతినిధులతో వేరుగా ఈజిప్ట్ ప్రతినిధులు కూడా సమావేశం అవుతారు. పశ్చిమాసియా ప్రాంతంలోని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నేర్‌లు సోమవారం రాత్రికల్లా ఈజిప్ట్‌కు చేరుకోనున్నారు. ఈ రెండు చర్చల సమాచారాన్ని వారిద్దరికీ అందించనున్నారు.

ఈ నేపథ్యంలో ఆదివారం రోజు తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. హమాస్, అరబ్ దేశాలు, ముస్లిం దేశాలతో ఇజ్రాయెల్ చర్చలను ఆయన సానుకూల అంశంగా అభివర్ణించారు. వీలైనంత త్వరగా చర్చలను ముగించి, ఈ వారంలోనే తొలి విడత శాంతి ఒప్పందాన్ని అమల్లోకి తేవాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.

# పాక్‌కు రష్యా ఇంజిన్ల సరఫరా నిజమే- కానీ దీని వల్ల భారత్‌కే ప్రయోజనం



పాకిస్థాన్‌కు చెందిన జేఎఫ్-17 ఫైటర్ జెట్ల కోసం రష్యా ఆర్డీ-93 ఇంజిన్లను సరఫరా చేస్తుందన్న వార్తలతో భారత్‌లో రాజకీయ దుమారం చెలరేగిన వేళ రష్యా రక్షణ నిపుణులు కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు రష్యా ఆర్డీ-93 ఇంజిన్లను విక్రయించడం వల్ల భారత్‌కే ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ అంశంపై భారత ప్రభుత్వంపై అక్కడి విపక్షాలు చేస్తున్న విమర్శలు అన్యాయమని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మాస్కోలోని ప్రముఖ ప్రిమాకోవ్ ఇన్‌స్టిట్యూట్‌లో దక్షిణాసియా విభాగం అధిపతిగా ఉన్న ప్యోత్ర టోపిచ్కనోవ్ వ్యాఖ్యానించారు."పాక్‌కు చెందిన జేఎఫ్-17 కోసం రష్యా ఇంజిన్లను అందిస్తున్నట్లు వచ్చిన నివేదికలు సరైనవే. అయితే, వాస్తవానికి ఈ ఒప్పందం వల్ల భారత్‌కు రెండు విధాలుగా మేలు జరుగుతుంది. ఇలాంటి ఒప్పందం గురించి భారత్ సర్కార్‌పై అక్కడి విపక్షాలు విమర్శలు చేయడం సమర్థనీయం కాదు. మొదటిది, చైనా, పాకిస్థాన్‌లు రష్యా ఇంజిన్ల సామర్థ్యాన్ని అధిగమించలేవని స్పష్టమవుతోంది. రెండోది, ఈ జెట్లలో వాడే ఇంజిన్ భారత్‌కు సుపరిచితమైనదే. దీంతో దీని పనితీరును భారత్ సులభంగా అంచనా వేయగలదు. ప్రత్యేకించి అవి ఒకే ఇంజిన్‌ను కలిగి ఉంటాయి. ఈ ఏడాది 2025 మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ఇప్పటికే జేఎఫ్-17 ఫైటర్ జెట్ల పనితీరును గమనించింది. చైనా తన ఎఫ్ సీ-17 జెట్ల కోసం ఆర్డీ-93 ఇంజిన్లను సరఫరా చేయాలని రష్యాను అభ్యర్థించింది. పాకిస్థాన్‌కు దానిని బదిలీ చేసే అవకాశాన్ని భారత మాజీ ప్రధానులు అటల్ బిహారీ వాజ్ పేయీ, మన్మోహన్ సింగ్ కాలంలో ఎన్డీఏ, యూపీఏ ప్రభుత్వాలు గుర్తించాయి."ఇది పూర్తిగా వాణిజ్య ఒప్పందం మాత్రమేనని, సాంకేతిక బదిలీ (టీఓటీ) ఏమీ లేదని గతంలోనే రష్యా, భారత్‌కు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు మరొక రక్షణ నిపుణుడు. భారత్‌కు మాత్రం రష్యా అత్యాధునిక ఆర్డీ-33 ఇంజిన్లను సాంకేతిక బదిలీతో సహా లైసెన్స్ ఇచ్చిందని స్పష్టం చేశారు. అయితే క్లిమోవ్ ప్లాంట్‌లో తయారైన ఆర్డీ-93 ఇంజిన్ దాని మూలం ఆర్డీ-33తో పోలిస్తే ఎక్కువ థ్రస్ట్ (దూకుడు శక్తి) కలిగి ఉంటుంది. అయితే సేవలు అందించే సమయం తక్కువ. ఆర్డీ-93 జీవిత కాలం 2,200 గంటలు కాగా, ఆర్డీ-33 ఇంజిన్ ది 4,000 గంటలు. రష్యా-చైనా-పాకిస్థాన్ త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం 2000వ సంవత్సరం నుంచి ఆర్డీ-93 అసెంబుల్డ్ ఇంజిన్లను మాస్కో అందిస్తోంది. ప్రస్తుతం వీటిని ఆధునీకరించాలని పాకిస్థాన్ యోచిస్తోంది. కానీ, ఇంకా వీటిని అభివృద్ధి చేయలేదు రష్యా. ప్రస్తుతం ఈ ఇంజిన్ల అమ్మకం గురించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

కాగా, పాకిస్థాన్ యుద్ధ విమానాల కోసం రష్యా ఇంజిన్లను సరఫరా చేస్తున్నట్లు వచ్చిన వార్తలపై శనివారం కేంద్ర సర్కార్‌పై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ప్రధాని మోదీ రష్యాను అత్యంత సన్నిహితమైన వ్యాపార భాగస్వామిగా చెబుతారని, కానీ ఆ దేశం మన శత్రు దేశమైన పాక్‌కు మద్దతునిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. ఇది ఇతర దేశాలతో సంబంధాల విషయంలో ప్రధాని మోదీ వైఫల్యాన్ని సూచిస్తుందని విమర్శించారు. రష్యా ఎందుకు పాక్‌కు సహకారాన్ని అందిస్తుందో మోదీ ప్రభుత్వం వివరించాలని కోరారు. అయితే కాంగ్రెస్ విమర్శలను బీజేపీ ఖండించింది. దీన్ని నిర్లక్ష్య సమాచార యుద్ధంగా అభివర్ణించింది. సోషల్ మీడియాలో ఈ అంశాన్ని లేవనెత్తిన కాంగ్రెస్ తీరును ఎండగట్టింది. హస్తం పార్టీ భారత్ వైపునకు కాకుండా శత్రువు దేశం వైపు ఉందని ధ్వజమెత్తింది.

# 8 నిమిషాల్లోనే తిరస్కరించారు.. సోషల్ మీడియాలో భారతీయ టెకీ ఇంటర్వ్యూ పోస్ట్ వైరల్

8 నిమిషాల్లోనే తిరస్కరించారు.. సోషల్ మీడియాలో భారతీయ టెకీ ఇంటర్వ్యూ పోస్ట్ వైరల్ ప్రస్తుత జాబ్ మార్కెట్‌లో కొత్త ఉద్యోగం పొందడం అంత సులభమేమీ కాదు. అది సాఫ్ట్‌వేర్ అయినా, మార్కెటింగ్ అయినా, మేనేజ్‌మెంట్ అయి నా ఏ రంగంలోనైనా విపరీతమైన పోటీ ఉంది. ఎంతో కష్టపడి ఇంటర్వ్యూ టెస్ట్ కోసం సిద్ధమైనా, అందులో చేసిన చిన్నపాటి తప్పు కు పరీక్ష రాసిన 8 నిముషాల్లోనే తనను ఒక కంపెనీ ఎలా తిరస్కరించిందో, దాంతో తాను ఎలా విచారంలో, ఆవేదనలో మునిగిపోయానో రెడిట్‌లో ఒక భారతీయ టెకీ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది.

జీవితం నాశనమైనట్టు విచారంలో మునిగిపోయా

న్యూఢిల్లీ, అక్టోబర్ 5: ప్రస్తుత జాబ్ మార్కెట్‌లో కొత్త ఉద్యోగం పొందడం అంత సులభమేమీ కాదు. అది సాఫ్ట్‌వేర్ అయినా, మార్కెటింగ్ అయినా, మేనేజ్‌మెంట్ అయి నా ఏ రంగంలోనైనా విపరీతమైన పోటీ ఉంది. ఎంతో కష్టపడి ఇంటర్వ్యూ టెస్ట్ (%×త్వతీజఱవష ూవర్%) కోసం సిద్ధమైనా, అందులో చేసిన చిన్నపాటి తప్పు కు పరీక్ష రాసిన 8 నిముషాల్లోనే తనను ఒక కంపెనీ ఎలా తిరస్కరించిందో, దాంతో తాను ఎలా విచారంలో, ఆవేదనలో మునిగిపోయానో రెడిట్‌లో ఒక భారతీయ టెకీ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం



చేస్తున్న ఉద్యోగంతో విసిగిపోయి ఒక యూకే ఆధారిత స్టార్టప్‌లో ఉద్యోగానికి దరఖాస్తు చేశానని, వారు 2.15 గంటల పాటు నిర్వహించిన పరీక్షను రాశానని తెలిపాడు.ఎంసీక్యూ, ఎస్‌క్యూఎల్‌లకు సరైన సమాధానాలు ఇచ్చినా నోడ్.జేఎస్ అసెస్‌మెంట్ సమయంలో విఫలమైనందున పరీక్ష రాసి పంపిన 8 నిమిషాలకే తనకు తిరస్కరణ ఈ-మెయిల్ వచ్చిందని, వారు తనను ఆ ఉద్యోగానికి తిరస్కరించారని, అది నిజంగా తనను చాలా బాధ పెట్టిందని, దాంతో ఏడ్చానని, జీవితం నాశనం అయినట్టు భావించానని అతడు తెలిపాడు. అలాంటి వాటికి చాలా మంది చాట్‌జీపీటీ సహాయంతో సమాధానాలు చెబుతారని ఒక వ్యక్తి తెలిపాడు. 'ఇది మార్కెట్ బ్రో. ప్రస్తుతం కంపెనీలదే పైచేయి. వారు తక్కువ ఆఫర్లతో ఉత్తమ అభ్యర్థులను కోరుకుంటున్నారు. ప్రయత్నిస్తూ ఉండూ. చింతించకు' అని మరో యూజర్ ఊరడించాడు.